


GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం – ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 132 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 గురువారం 31 జూలై 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




దివంగత షఫీఉల్లా ఖాన్
మాజీ మేనేజింగ్ ఎడిటర్



# రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత

# 8.8

- సునామీ హెచ్చరికల జారీ
- రష్యా తీరంతో పాటు, జపాన్‌పైనా ప్రభావం
- అత్యవసర హెచ్చరికలు జారీ
- సైరన్ల మోతతో వీధుల్లోకి వచ్చిన జనం

2 లో



న్యూఢిల్లీ,జూలై30(సమయజ్యోతి):

నోట్ల కట్టల వ్యవహారం కేసు జస్టిస్ యశ్వంత్ వర్మను వెంటాడుతోంది. ఇక త్రిసభ్య విచారణ కమిటీ- ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ యశ్వంత్ వర్మ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై బుధవారం సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. కమిటీ విచారణ జరిపి నివేదిక సమర్పించింది. నోట్ల కట్టలు వర్మవిగా కమిటీ- తేల్చింది. అయితే కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ వర్మ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.వర్మ తరపున ప్రముఖ న్యాయవాది కపిల్ సిబల్ వాదించారు.

## నోట్ల కట్టల కేసులో జస్టిస్ వర్మపై 02

# సుప్రీం ఆగ్రహం

తప్పు లేకుంటే ముందే ఎందుకు స్పందించలేదని ప్రశ్న


## ఆయనకు మనకన్నా..

# చైనాపైనే నమ్మకం

### కొత్త చైనా గురు రాహుల్

### లోక్‌సభలో ఘాటు విమర్శలు చేసిన జై శంకర్

న్యూఢిల్లీ,జూలై30(సమయజ్యోతి):



అధికార, ప్రతిపక్ష పార్టీల మాటల యుద్ధంతో పార్లమెంట్ సమావేశాలు చాలా వాడి వేడీగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ బుధవారం లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాహుల్ ను కొత్త చైనా గురువు అంటూ పరోక్ష దాడి చేశారు. లోక్ సభలో మాట్లాడుతూ రాహుల్ గాంధీని విమర్శించారు. డోక్లాం సంక్షోభం వంటి కీలక సమయాల్లో భారత ప్రభుత్వం వివరణ గురించి చైనా రాయబారి నుండి ప్రైవేట్ ట్యూషన్ తీసుకోవడానికి కాంగ్రెస్ నాయకుడు ఇష్టపడతారని జైశంకర్ అన్నారు. 2017 డోక్లాం ప్రతిష్టంభన సమయంలో, భారత వైఖరిని సపోర్ట్ చేయకుండా.. చైనా రాయబారిని కలిశారని జైశంకర్ గుర్తు చేశారు. 'డోక్లాం సంక్షోభం కొనసాగుతోంది. మన సైన్యం చైనా సైన్యాన్ని ఎదుర్కొంటు–ండగా, ప్రతిపక్ష నాయకుడు.. మన ప్రభుత్వం లేదా విదేశాంగ మంత్రిత్వ నుండి కాకుండా, చైనా రాయబారి నుండి వివరణ తీసుకునేందుకు ఎంచుకున్నారని జైశంకర్ విమర్శించారు.కాగా, చైనాతో కాంగ్రెస్ అనుమానాస్పద సంబంధాలను కలిగి ఉందని జైశంకర్ ఆరోపించడం ఇదే మొదటిసారి కాదు. జూలై 25న, కాంగ్రెస్ కు చైనాతో 'రహస్య ఒప్పందాల' దీర్ఘకాల చరిత్ర ఉందని ఆయన ఆరోపించారు. వారి ఒప్పందాలు దేశ సార్వభౌమత్వాన్ని, వ్యూహాత్మక స్థితిని నిరంతరం రాజీ పడేలా చేశాయని అన్నారు. 1962 ఇండో–చైనా యుద్ధాన్ని ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ విధానాలే బలహీనమైన భౌగోళిక రాజకీయ స్థానానికి కారణమని ఆరోపించారు. దౌత్యపరంగా, వ్యూహాత్మకంగా.. పెరుగుతున్న చైనా ప్రభావాన్ని ఎదుర్కోవడంలో కాంగ్రెస్ పదేపదే విఫలమైందని జైశంకర్ ఆరోపించారు.

## జడ్చర్ల బైపాస్‌కు గడ్కరీ ఓకే

మహబూబ్ నగర్,

జూలై30(సమయజ్యోతి):

జడ్చర్ల బైపాస్ రోడ్డు గురించి కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, మహ బూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, ఎంపి డికె అరుణ కలిశారు.ఎంపి డికె అరుణతో కలిసి జడ్చర్ల బైపాస్ రోడ్డు ఆవశ్యకతను కేంద్ర మంత్రికి ఎమ్మెల్యేలు, ఎంపి వివరించారు. జడ్చర్ల బై పాస్ రోడ్డు మంజూరు చేస్తామని, దీనికి సంబంధించిన డిపిఆర్ ను స్టడీ చేసిన అనంతరం బడ్జెట్ లో రోడ్డుకు నిధులు కేటాయిస్తామని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు.



ఐదు రోజుల్లో రైతులకు

## 500 రూపాయల బోనస్

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

ఖమ్మం,జూలై30(సమయజ్యోతి):

రాబోయే ఐదు రోజుల్లోనే రైతులకు ధాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొన్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 16 లక్షల మంది లబ్ధిదారులని పొందుపరిచామని వెల్లడించారు.



2లో.



## రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్ ఏర్పాటు

### కొత్త డిస్కమ్ పరిధిలోకి ఉచిత విద్యుత్ పథకాలు

### అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్,జూలై30(సమయజ్యోతి):

రాష్ట్రంలో విద్యుత్ విభాగం ప్రక్షాళన చేసేందుకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు– చేయాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పాటు– చేసే డిస్కమ్‌కు వ్యవసాయ ఉచిత విద్యుత్, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, స్కూళ్ళు కాలేజీలకు ఉచిత విద్యుత్ పథకాలన్ని కొత్త డిస్కమ్ పరిధిలోకి తీసుకు రావాలని సూచించారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్ గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దీంతో ఇపుడున్న డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడుతుందని, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందని అన్నారు. డిస్కమ్‌ల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 2లో

మొదటిపేజీ తరువాయి

## నోట్ల కట్టల కేసులో జస్టిస్ వర్మపై

# సుప్రీం ఆగ్రహం

న్యాయమూర్తిని తొలగించాలని అంతర్గత విచారణ ప్యానెల్ చేసిన సిఫార్సు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. మీ ప్రవర్తన నమ్మశక్యంగా లేదని.. రాజ్యాంగ విరుద్ధమని భావిస్తే విచారణకు ఎందుకు హాజరయ్యారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై ముందే సవాల్ చేయాల్సింది కదా? అని అసహనం వ్యక్తం చేసింది. న్యాయపరమైన తప్పులు జరిగినప్పుడు చర్య తీసుకునే హక్కు చీఫ్ జస్టిస్‌కు ఉంటుందని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. మార్చి 14న జస్టిస్ యశ్వంత వర్మ నివాసంలోని స్టోర్ రూమ్‌లో అగ్నిప్రమాదం జరిగింది. రాత్రి 11:43 గంటలకు అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని చెల్లాచెదురుగా పడి ఉన్న నగదును గుర్తించారు. అనంతరం ఈ సమాచారాన్ని ఉన్నతాధికారులకు చేరవేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. నగదు వీడియోలను రికార్డ్ చేసి ఢిల్లీ పోలీసులు.. సీనియర్ అధికారులకు పంచారు. అనంతరం భారత ప్రధాన న్యాయమూర్తికి సమాచారం అందించారు. దీంతో అప్పటి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఖన్నా విచారణకు ఆదేశించారు. దాదాపు రూ.15 కోట్ల వరకు నగదు ఉంటు–ందని సమాచారం. భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం.. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. కానీ ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది.

# ఐదు రోజుల్లో రైతులకు 500 రూపాయల బోనస్

మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఆరువేల పైచిలుకు రేషన్ కార్డులు పంపిణీ చేశామని చెప్పారు. సున్నా వడ్డీతో 65 లక్షల మంది మహిళలకు రూ. 25 వేల కోట్ల రుణాలు ఇచ్చామని చెప్పారు. గతంలో డ్వాక్రా గ్రూప్ సభ్యురాలుగా 18 సంవత్సరాలు ఉన్న మహిళలకు మాత్రమే అవకాశం ఇచ్చేవారని.. 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు అవకాశం ఇవ్వలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 18 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలకే తగ్గిస్తూ 60 సంవత్సరాల వయసుని 65వ సంవత్సరాలకు పెంచుతూ జీవో ఇచ్చిందని తెలిపారు. కోటి మంది మహిళలని కోటీ–శ్వరులు చేయటమే మన ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఉచిత బస్సు ప్రయాణానికి ఐదువేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించటం లేదని.. ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత తనదన్నారు. పేదల ఇంటి పెద్ద కొడుకులా తాను ప్రజలతో ఉంటానని హామీ ఇచ్చారు.

మొదటిపేజీ తరువాయి

# రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్ ఏర్పాటు

డిస్కమ్‌ల పునరవ్యవస్తీకరణతో పాటు– విద్యుత్ సంస్థలపై ఇప్పుడు ఉన్న రుణ భారం తగ్గించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 10 శాతం వరకు వడ్డీ పై తీసుకున్న రుణాలతో డిస్కమ్ లు డీలా పడ్డాయని.. ఈ రుణాలను తక్కువ వడ్డీ ఉండేలా రీ స్ట్రక్చర్ చేసుకోవా లన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలతో పాటు– ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ఎ÷–లాంట్స్ ఏర్పాటు– చేయాలని, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగించాలని అధికారులకు సూచించారు. యుద్ధ ప్రాతిపదికన అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇంధన శాఖపై జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎండీ హరీష్, సీఎండీ ముషారఫ్, సీఎండీ వరుణ్ రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, అనిల్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

## శ్రీవాణి టిక్కెట్ల దర్శనంలో మార్పులు

### ఉదయం టిక్కెట్ పొందితే సాయంత్రం దర్శనం

తిరుమల,జూలై30(సమయజ్యోతి):

శ్రీవాణి టికెట్లపై శ్రీవారి దర్శన విధానంలో తితిదే స్వల్ప మార్పులు చేసింది. ఇక టిక్కెట్ పొందిన రోజే దర్శనం జరిగేలా ఏర్పాట్లు చేసింది. ఉదయం టిక్కెట్ పొందితే సాయంత్రానికి దర్శనం అయ్యేలా చర్యలు తీసుకుంది. ప్రస్తుతం శ్రీవాణి టికెట్‌పై దర్శనానికి మూడు రోజులు పడుతోంది. ఇకపై ఏ రోజు టికెట్ తీసుకుంటే ఆరోజే దర్శనానికి తితిదే వీలు కల్పించనుంది. ఆగస్టు 1 నుంచి 15వ తేదీ వరకు ప్రయోగాత్మకంగా అమలు చేయాలని నిర్ణయించింది. ఉదయం ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి టికెట్ పొందిన భక్తులు.. అదే రోజు సాయంత్రం 4.30 గంటలకు వైకుంఠం క్యూకాంప్లెక్స్–1 వద్ద రిపోర్టు చేయాల్సి ఉంటు–ంది. నవంబర్ 1వ తేదీ నుంచి తితిదే దీన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనుంది. శ్రీవాణి టికెట్ల జారీలో ఎలాంటి మార్పు లేదని తితిదే అధికారులు స్పష్టం చేశారు. యథావిధిగా తిరుమలలో ఉదయం 10గంటల నుంచి మొదటి వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యతగా 800 టికెట్లు–, రేణిగుంట విమానాశ్రయంలో 200 టికెట్లు జారీ చేస్తామని చెప్పారు. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్ ద్వారా అక్టోబర్ 31 వరకు ఆన్‌లైన్‌లో శ్రీవాణి టికెట్లు– పొందిన భక్తులకు యథావిధిగా ఉదయం 10 గంటలకు దర్శనం కల్పిస్తామని తితిదే అధికారులు తెలిపారు.

## జగన్ బలప్రదర్శన కోసమే నెల్లూరు పర్యటన

### మండిపడ్డ మాజీమంత్రి సోమిరెడ్డి

నెల్లూరు,జూలై30(సమయజ్యోతి):

మాజీ సీఎం జగన్ వల్ల ఎంతో మంది జైలుకు వెళ్లారని.. వాళ్లని పరామర్శించకుండా నెల్లూరుకు ఎందుకు వస్తున్నారని మాజీ మంత్రి, తెదేపా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రశ్నించారు. కావాలనే బలప్రదర్శన చేయాలన్నదే జగన్ లక్ష్యంగా ఉందన్నారు. ఇప్పటి వరకు జగన్ పర్యటనలన్నీ ఇలాగే సాగాయని అన్నారు. నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అంత మంచివాడా? అని ఎద్దేవా చేశారు. బుధవారం నెల్లూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో సోమిరెడ్డి మాట్లాడారు. గురువారం నెల్లూరులో జగన్ పర్యటన ముగిసిన తర్వాత శుక్రవారం కాకాణి దుర్మార్గాలను బయటపెడతానని చెప్పారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, రాజ్ కెసిరెడ్డి, ధనుంజయ్ రెడ్డి ఇలా ఎంతో మంది జగన్ మాట విని జైలుపాలయ్యారు. వాళ్ల కుటుంబసభ్యులను పరామర్శించకుండా కాకాణినే ఎందుకు పరామర్శించడానికి వస్తున్నారు?పాపాలు చేసిన వారిని అరెస్టు చేస్తే వాళ్లని చూడటానికి వస్తున్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు.

## ఢిల్లీ–ముంబయి రూట్‌పై స్వదేశీ ‘కవచ్ 4.0’

## సురక్షిత వ్యవస్థ విజయవంతంగా అమలు చేసిన

# భారతీయ రైల్వేలు

న్యూఢిల్లీ, జూలై 28, 2025సమయజ్యోతి

భారతీయ రైల్వేలు స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన కవచ్ 4.0 ఆటోమేటిక్ ట్రైన్ రక్షణ వ్యవస్థను (స్వయంచాలక రైలు రక్షణ వ్యవస్థను) ఢిల్లీ%–%ముంబయి ప్రధాన మార్గంలోని మథురా%–%కోటా మార్గంలో విజయవంతంగా అమలు చేయడం ద్వారా రైలు భద్రతా రంగంలో భారీ ముందడుగు వేసింది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన “ఆత్మనిర్భర్ భారత్” (ఆత్మనిర్భరత భారత్) కార్యక్రమానికి అనుగుణంగా భారత ఇంజినీర్లు అభివృద్ధి చేసిన ఈ సాంకేతికత దేశీయ రైలు భద్రతా పరిజ్ఞానంలో కీలక మైలురాయి. కవచ్ 4.0 అనేది పూర్తిగా భారతదేశంలో అభివృద్ధి చేయబడిన రైలు రక్షణ వ్యవస్థ. ఇది అంతర్జాతీయంగా అంగీకరించబడిన భద్రతా స్థాయి ప్రమాణం సేఫ్టీ ఇంటిగ్రిటీ లెవల్ 4 (భద్రతా సమగ్రత స్థాయి 4)కు అనుగుణంగా రూపుదిద్దుకుంది. ఈ వ్యవస్థ అభివృద్ధి 2015లో ప్రారంభమై, మూడు సంవత్సరాలపాటు విస్తృతంగా పరీక్షించబడింది. 2018లో దక్షిణ మధ్య రైల్వేలో తొలిసారిగా అమలైంది.
అనంతరం, అధునాతనంగా అభివృద్ధి చేసిన కవచ్ 4.0కు 2024 జూలైలో ఆర్‌డీఎస్‌ఓ (రీసెర్చ్ డిజైన్లు మరియు ప్రమాణాల సంస్థ) ఆమోదం లభించింది. 2025 మేలో 160 కి.మీ వేగంతో నడిచే రైళ్లలో వినియోగానికి అనుమతించ బడింది.
ఈ సందర్భంగా రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ: “ఇతర దేశాలు 20%–%30 సంవత్సరాలు తీసుకున్న సాంకేతిక వ్యవస్థలను మన దేశం చాలా తక్కువ సమయంలో అభివృద్ధి చేసి అమలు చేయడం గర్వకారణం. కవచ్ 4.0 అమలు భారతీయ రైల్వే చరిత్రలో ఒక గొప్ప ముందడుగు” అని తెలిపారు. ఈ వ్యవస్థ టెలికాం వ్యవస్థను పోలి ఉంటుంది. ఇందులో ఆర్‌ఎఫ్‌ఐడి ట్యాగులు, టెలికాం టవర్లు, ఆప్టికల్ ఫైబర్ కనెక్షన్, లోకో కవచ్, స్టేషన్ కవచ్, సిగ్నలింగ్ వ్యవస్థ వంటివి ఉన్నాయి.
ఆర్‌ఎఫ్‌ఐడి ట్యాగులు (రేడియో తరంగాల ద్వారా గుర్తింపు ట్యాగులు) – ప్రతి కిలోమీటరుకు ఒకటి మరియు ప్రతి సిగ్నల్ వద్ద ఒకటి ం రైలు యొక్క స్థానాన్ని గుర్తించేందుకు.
టెలికాం టవర్లు – కొన్ని కిలోమీటర్లకు ఒకటిగా – ఆప్టికల్ ఫైబర్ కనెక్షన్ ద్వారా వ్యవస్థకు నెట్‌వర్క్‌ను అందించేందుకు.

లోకో కవచ్ – రైలులో ఏర్పాటు చేయబడి, ట్రాక్‌లోని ట్యాగుల సమాచారం ద్వారా బ్రేక్ వ్యవస్థను నియంత్రించి అత్యవసర పరిస్థితుల్లో ఆటోమేటిక్ బ్రేకులు వేయగలదు.
స్టేషన్ కవచ్ – స్టేషన్లలో ఏర్పాటు చేయబడి, రైళ్ల వేగాన్ని నియంత్రిస్తుంది.
ఆప్టికల్ ఫైబర్ – మొత్తం వ్యవస్థను అనుసంధానించేందుకు ట్రాక్ పక్కన విస్తరించబడి ఉంటుంది.
సిగ్నలింగ్ వ్యవస్థ – మొత్తం వ్యవస్థను సమన్వయపరిచి నడిపిస్తుంది.
ప్రస్తుతం 5,856 కి.మీ. ఆప్టికల్ ఫైబర్ ఏర్పాట్లు, 619 టెలికాం టవర్లు, 708 స్టేషన్లలో కవచ్ అమలు, 1,107 లోకోలపై అమలు పూర్తయినవి. మొత్తం 4,001 కి.మీ. మార్గంలో ట్రాక్ పక్కన వ్యవస్థలు అమలయ్యాయి.
ప్రయాణికుల రవాణా మరియు సరుకు రవాణాకు అంతరాయం కలగకుండా ఈ వ్యవస్థను అమలు చేయడం గమనార్హం. ఈ వ్యవస్థపై 30,000 మందికి పైగా సిబ్బందికి శిక్షణ ఇవ్వబడింది. ఐఆర్‌ఐఎస్‌ఈటీ (ఇండియన్ రైల్వే సిగ్నలింగ్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇనిస్టిట్యూట్) 17 ఏఐసీటీఈ గుర్తింపు పొందిన ఇంజినీరింగ్ కళాశాలలతో ఒప్పందాలు చేసుకొని బీటెక్ పాఠ్యాంశంగా ‘కవచ్’ను ప్రవేశపెట్టింది.

**ప్రయోజనాలు:**

పొగమంచు వాతావరణంలో లోకో పైలట్‌కు అవసరమైన సిగ్నల్ సమాచారం క్యాబ్‌లోనే అందుతుంది

ప్రమాదమున్నప్పుడు ఆటో మేటిక్‌గా బ్రేకులు వేయబడి ప్రమాదం నివారించ బడుతుంది.వచ్చే 6 సంవత్స రాల్లో ప్రధాన మార్గాలపై కవచ్ 4.0ను పూర్తిగా అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం భార తీయ రైల్వేలు సంవత్సరానికి సుమారు ?1 లక్ష కోట్లు రైలు భద్రత కోసం ఖర్చు చేస్తున్నాయి. అందులో కవచ్ వ్యవస్థ కీలక భూమిక పోషిస్తోంది.




















మొదటిపేజీ తరువాయి

# రష్యాలో భారీ భూకంపం

## రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదు

మాస్కో,జూలై30(సమయజ్యోతి):

రష్యాలో భారీ భూకంపం బుధవారం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదైనది. రష్యా తీరంలోని కమ్చట్కా ద్వీపకల్పంతో పాటు– జపాన్‌కు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. 3 మీటర్ల ఎత్తులో అలలు వచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. అమెరికాలో 2011లో సంభవించిన తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద భూకంపం అని అధికారులు పేర్కొన్నారు. సముద్ర తీర ప్రాంతాల ప్రజలు అలర్ట్‌గా ఉండాలని రష్యా ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. భూకంపనాలకు ప్రజలు భయాందోళనతో వీధుల్లోకి పరుగులు తీశారు. ఇళ్లలోని క్యాబినెట్‌లు కూలిపోవడం, అద్దాలు విరిగిపోవడం, రోడ్లపై నిలిపిన కార్లు ఊగడం వంటి సిసి టివి ఫుటేజీలు విడుదల అయ్యాయి. ఈ నెలలో రష్యాలో అనేక భూకంపాలు సంభవించాయి. జూలై 20న రష్యాలో ఒక గంటలోపు ఐదు భూకంపాలు సంభవించాయి. భూకంప తీవ్రతకు పసిఫిక్ మహాసముద్ర తీరంలో అలలు ఎగిసిపడుతున్నాయి. తూర్పు జపాన్ లో రైల్వే సర్వీసులు నిలిపివేశారు. అమెరికా, ఫిలిపీన్స్, ఈక్విడార్ లకు సునామి హెచ్చరికలు జారీ చేశారు. కాలిఫోర్నియా నుంచి వాషింగ్టన్ వర్క్ సముద్ర తీర ప్రాంతాల్లో అలర్ట్ జారీ చేశారు. యుఎస్ జియోలాజికల్ సర్వే భూకంప వార్తలను ధృవీకరించింది. భూకంపం వలన ఆయా దేశాల ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్, ఇంటర్నెట్ సౌకర్యానికి తీవ్ర అంతరాయం కలిగింది. రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 8.8గా నమోదైంది. జపాన్ వాతావరణ శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది. ఈక్రమంలోనే రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంతో పాటు– జపాన్‌కు కూడా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ఈ హెచ్చరికలు చేసిన కొద్దిసేపటికే రష్యా, జపాన్‌లను సునామీ తాకింది. జపాన్‌లోని నాలుగు పెద్ద దీవులకు ఉత్తరాన ఉన్న హక్కైడో నుంచి దాదాపు 250 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు– అధికారులు గుర్తించారు. ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలియలేదు. భూప్రకంపనల నేపథ్యంలో పెట్రోపావ్లోవ్స్క్– కామ్చాట్స్కీ నగరంలోని భవనాలు కంపించాయని రష్యా మీడియా తెలిపింది. దీంతో భయభ్రాంతులకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి పరుగులు తీసినట్లు పేర్కొంది. కామ్చాట్స్కీ ప్రాంతంలో విద్యుత్, సెల్‌ఫోన్ సేవల్లో అంతరాయాలు ఏర్పడినట్లు– వివరించింది. అత్యవసర సేవల కోసం ఒక టాస్క్‌ఫోర్స్ టీంను ఏర్పాటుచేసినట్లు– జపాన్ ప్రభుత్వం పేర్కొంది. ఈ ప్రకంపనలకు సంబంధించిన తీవ్రతను తెలిపే వీడియోలు తాజాగా బయటకు వచ్చాయి. ప్రపంచంలోనే ఈ స్థాయిలో భూకంపం రావడం 2011 తర్వాత మళ్లీ ఇప్పుడే. సునామీ హెచ్చరిక సైరన్లు మోగడంతో భయాందోళనకు గురైన ప్రజలు నివాస ప్రాంతాలను వీడుతున్నారు. స్థానిక గవర్నర్ వాలెరీ లిమారెంకో ప్రకారం.. సునామీ మొదట రష్యాలోని కురిల్ దీవులలోని ప్రధాన స్థావరమైన సెవెరో–కురిల్స్క్ తీర ప్రాంతాన్ని తాకింది. ఇక్కడి ఓడరేవు మునిగిపోయింది. ఈ ప్రాంతంలో దాదాపు 2వేల మంది ప్రజలు నివసిస్తున్నారని రష్యా అత్యవసర మంత్రిత్వశాఖ తెలిపింది. వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు– వెల్లడించింది. సఖాలిన్ ద్వీపంలోని నివాసితులను ఖాళీ చేస్తున్నామని, అత్యవసర సేవలు పూర్తిసామర్థ్యంతో పనిచేస్తున్నాయని స్థానిక రష్యన్ అధికారి తెలిపారు. ఇక, సునామీ కారణంగా జపాన్‌లో 3 మీటర్ల వరకు అలలు ఎగసిపడుతున్నాయని అక్కడి వాతావరణ శాఖ తెలిపింది. తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు ఎవరూ సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరికలు చేసింది.

# సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారకులపై కఠిన చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ కు ఉద్యోగ జేఏసీ వినతి



సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

సామాజిక మాధ్యమాలలో జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులపై జరుగుతున్న అసత్య ప్రచారాల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉద్యోగుల జేఏసి, వివిధ సంఘాల ప్రతినిధులు కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పై సామాజిక మాధ్యమంలో జరుగుతున్న అసత్య ప్రచారాల పై సిరిసిల్ల జిల్లా ఉద్యోగుల జేఏసీ, టీ.ఎన్.జి.ఓ, టి.జి.ఓ, రెవెన్యూ సంఘాల నాయకులు, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించి ఖండించారు. కలెక్టర్ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లిసిరిసిల్ల ఉద్యోగుల జేఏసీ చైర్మన్ ప్రవీణ్ మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా సిరిసిల్ల జిల్లా కలెక్టర్ పై ఫేస్ బుక్, యూ ట్యూబ్ చానెల్స్ లో అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని అన్నారు. 13 నెలలుగా జిల్లా కలెక్టర్ సిరిసిల్లలో పని చేస్తున్నారని, ఇప్పటి వరకు ఏ ఉద్యోగులను కలెక్టర్ ఇబ్బందులకు గురి చేయలేదని, ఘసామాజిక మాధ్యమాల్లో కలెక్టర్ అనే గౌరవం లేకుండా కలెక్టర్ ఇష్టారాజ్యం, ఉపాధ్యాయుల వేధింపులు పేరిట ఇష్టం వచ్చినట్టు తప్పుడు కథనాలు ప్రచారం చేయడం దారుణమని, అధికారులను, ఉద్యోగులను జిల్లా కలెక్టర్ ఎక్కడా, ఎప్పుడు వేదించ లేదని అన్నారు. మండలాల్లో ఎక్కడైనా ఉద్యోగులకు చిన్న చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని, రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఉద్యోగులకు సంబంధం లేదని, అనవసరంగా కలెక్టర్, జిల్లా యంత్రాంగంపై దురుద్దేశంతో తప్పుడు ఆరోపణలు చేయవద్దని అన్నారు. సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నియమ నిబంధనల ప్రకారం న్యాయంగా కలెక్టర్ విధులు నిర్వహిస్తున్నారని, రాజ్యాంగ బద్ధ విలువలను తూచా తప్పకుండా పాటిస్తున్నారని అన్నారు. ఆధారాలు లేకుండా తప్పుడు వార్తలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం క్షమించరాని నేరమని అన్నారు. వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి రాధాబాయి మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు పోవడంలో కలెక్టర్ నాయకత్వంలో జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషి ఎంతో ఉందని అన్నారు. ఉద్యోగులతో సత్సంబంధాలు నిర్వహిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్న కలెక్టర్ పట్ల ప్రచారాలు చేయడం దారుణమని అన్నారు. జిల్లా పరిపాలనలో అధికారులకు కలెక్టర్ స్వేచ్ఛను ఇస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నారని, కలెక్టర్ పట్ల అసత్య ప్రచారాలు చేయడం దారుణమని అన్నారు. ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలకు చెందిన జిల్లా అధికారులు సిరిసిల్లలో 6 మంది ఉన్నారని, కలెక్టర్ ఎక్కడ కూడా ఎవరి పట్ల వివక్ష చూపించ లేదని అన్నారు. జిల్లా అధికారుల అసోసియేషన్ సంఘం అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ముక్కు సూటిగా వ్యవహరిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలు నియమ నిబంధనలు ప్రకారం పకడ్బందీగా అమలు చేయడంలో సిరిసిల్ల జిల్లా ముందు ఉందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక, గ్రౌండింగ్ , నూతన రేషన్ కార్డుల పంపిణీ, సమగ్ర సర్వే వంటి అన్ని అంశాలలో సిరిసిల్ల జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. ఉపాధ్యాయుల అడ్జెస్ట్ మెంట్ అంశంలో కలెక్టర్ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కలెక్టర్ గౌరవాన్ని కించపరిచేలా అసత్య వార్తలు ప్రచారం చేసిన యూట్యూబ్ ఛానల్ పట్ల అత్యంత కఠినంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగంలో చేరినప్పుడే బదిలీలు సహజమని, ఇక్కడ ఎటువంటి విభేదాలు లేకుండా మనం పని చేస్తున్నామని అన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాలో ఉద్యోగులను బదిలీ చేసే అవకాశం కలెక్టర్ కు ఉందని, ఏ ఉద్యోగి కూడా వేధిస్తున్నట్లు ఫిర్యాదు చేయనప్పటికీ యూట్యూబ్ ఛానల్స్ లో అసత్య ప్రచారాలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకస్మికంగా తనిఖీ చేసిన కార్పొరేటర్ పుష్పానగేష్

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ 12 వ బ్లాక్ లో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ పనులను బుధవారం స్థానిక రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆకస్మిక తనిఖీలు చేశారు జరుగుతున్న పనుల నాణ్యతను పరిశీలించారు బస్తీ లో ఉన్న ప్రతి ఒక్కరి నూతన పైప్ లైన్ లోకి కలుపుకోవాలని పాత డ్రైనేజీ పైప్ లైన్ మొత్తం మూసి వేస్తారని అన్నారు త్వరగా ఇంటర్నల్ లైన్ కలుపుకుంటే త్వరలోనే సీసీ రోడ్ కూడా వేయిస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు బస్తీ లో కొంత మందికి మంచి నీటి పైప్ లైన్ కనెక్షన్ లేదని తెలుపడంతో వెంటనే సంబంధిత జలమండలి సిబ్బంది నాయక్ కు ఆదేశించి సంబంధిత పత్రాలు తీసుకుని కనెక్షన్ ఇవ్వాలని సూచించారు వారితో మహేందర్ రెడ్డి పుట్నల్ సత్యనారాయణ పుట్నల్ అశోక్ ఫుట్బాల్ సురేందర్ కుమార్ జన్ముల యాదయ్య అరుణ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



# కేంద్ర ప్రభుత్వం మందులను పంపిణీ చేస్తుంది -ఎమ్మెల్సీ అంజిరెడ్డి

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేసే నులి పురుగుల నివారణ మందులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రాపురం పట్టణంలో నులి పురుగుల నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ డా.చిన్న మైల్ అంజిరెడ్డి అన్నారు బుధవారం రామచంద్రాపురం సాయి నగర్ కాలనీ లో జాతీయ ఫైలేరియా మరియు నులిపురుగుల నిర్మూలన పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి తో కలిసి ఆయన పాల్గొని ప్రసంగించారు చేతుల పరిశుభ్రతతో విద్యార్థి దశలో ఆరోగ్యంను కాపాడుకోవచ్చున్నారు 1-19 ఏండ్ల పిల్లలకు కేంద్రం ప్రతి యేటా నులి పురుగుల నివారణ మాత్రలు(ఆల్బెండజోల్) పంపిణీ చేస్తుందన్నారు ఆరోగ్య అంగన్వాడీ పాఠశాల సిబ్బంది పెద్ద ఎత్తున్న అవగాహన కల్పించాలన్నారు మాత్రలు అందరూ తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు ఆరోగ్యకర సమాజం నిర్మించేందుకు అందరు కృషి చేయాలన్నారు




# నిబంధనల ప్రకారం పశు కళ్యాణ్ సమితి ఏర్పాటు చేయాలి : కలెక్టర్ సందీప్ కుమార్ ఝు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

నిబంధనల ప్రకారం పశు కళ్యాణ్ సమితి ఏర్పాటు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝు అన్నారు. బుధవారం ఆయన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో పశు కళ్యాణ్ సమితి ఏర్పాటు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో రోగుల సంక్షేమం కోసం జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీ మేరకు పశు కళ్యాణ్ సమితిని వెటర్నరీ ఆసుపత్రుల పర్యవేక్షణ, పశువుల సంక్షేమం నిమిత్తం లిపశు కళ్యాణ్ సమితిలి ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. పశు కళ్యాణ్ సమితిని జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కన్వీనర్ గా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కమిటీలో ప్రతి పంచాయతీ నుంచి డి.పి.ఓ. ను, అదే విధంగా జిల్లా పరిధిలో ఉన్న 4 ఎమ్మెల్యేలు ప్రతిపాదించిన 13 మండలాలకు 13 మంది సభ్యులను నియమించాలని, పశుసంవర్ధక శాఖ తరపున అధికారులను కమిటీలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. జిల్లాలోని పశువుల ఆరోగ్య స్థితిగతులను మెరుగు పర్చడం, వెటర్నరీ ఆసుపత్రుల అభివృద్ధి, ఆధునీకరణకు కృషి, పశు వైద్య కార్యక్రమాల నిర్వహణలో సహకారం, పశు వైద్యం పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ప్రజలను విస్తృతంగా పాలనలో భాగస్వామ్యం చేయడం లక్ష్యంగా పశు కళ్యాణ్ సమితి పని చేస్తుందని అన్నారు. జిల్లా స్థాయిలో పశు కళ్యాణ్ సమితి లను సొసైటీ రిజిస్ట్రేషన్ యాక్ట్ ప్రకారం రిజిస్టర్ చేయాలని, ఎగ్జిక్యూటివ్ కమిటీ నియమించాలని, మార్గదర్శకాలను, టర్మ్ ఆఫ్ రిఫరెన్స్ నోటిపై చేయాలని అన్నారు. పశు కళ్యాణ్ సమితి ఏర్పాటు సంబంధించి చేపట్టిన చర్యల రిపోర్ట్ ను జిల్లా పశు



సంవర్ధక శాఖ అధికారి 15 రోజులలో హెడ్ ఆఫీస్ కు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. వెటర్నరీ హాస్పిటల్స్ నిర్మాణానికి అనువైన స్థలాలను, ఇతర వసతులను గుర్తించి ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, డిపిఓ షరీఫుద్దీన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

సమయజ్యోతి న్యూస్ జూలై 30 బజార్ హత్నూర్ బోథ్

బోథ్ మండల కేంద్రంలోనీ స్థానిక రైతు వేదికలో అర్హులైనా బోథ్,నేరడిగొండ,సొనల మండలాలకి చెందిన 212 మంది లబ్ధి దారులకు రేషన్ కార్డుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజశ్రీ షా ,జేసీ శ్యామలాదేవి ఆర్ డి ఓ స్రవంతి, డి ఎస్ ఓ వాజిత్ ఆలీ ,బోథ్,సొనల, నేరడిగొండ మండల తహశీల్దార్లు బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగా రెడ్డి ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య మరియు వివిధ మండలాల బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రేషన్ కార్డు లబ్దిదారులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# జీడిపల్లె గ్రామంలోనే పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలి

సమయజ్యోతి న్యూస్ జూలై 30 బజార్ హత్నూర్ బోథ్

బోథ్ మండలం లోని కరత్వాడ గ్రామపంచాయతీ లోని జీడిపల్లె గ్రామస్థులు ఎం పి డీ ఓ ని కలిసి పోలింగ్ బూత్ ను జీడిపల్లె గ్రామం లోనే ఏర్పాటు చేయాలనీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జీడిపల్లె గ్రామం లో వంద శాతం ఆదివాసీ గిరిజనులు ఉన్నారు సుమారు 450 ఓటర్లు ఉన్నారు జీడిపల్లె నుండి కరత్వాడ వరకు 6 కిలోమీటర్ల దూరం ఉంటుంది ఇక్కడ నుండి కరత్వాడ వెళ్లాలంటే చాలా ఇబ్బంది అవుతుందని ఎం పీ డి ఓ కి విన్నవించారు, ఎం పి డి ఓ సానుకూలంగా స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పడం జరిగింది



# రిమ్స్ లో వైద్య విద్యార్ది ఆత్మ హత్య

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి

అదిలాబాద్

అదిలాబాద్ మెడికల్ కాలేజీ లో ద్వితీయ సంవత్సరం ఎం బి బి ఎస్ చదువుతున్న రాజస్థాన్ కి చెందిన సహిల్ చౌదరి తన హాస్టల్ రూం లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు, రెండు రోజుల్లో ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఉండగా ఈ విషాదం నెలకొంది, తోటి విద్యార్థులు కాలేజీ యాజమాన్యం లో విషాదం నెలకొంది, కాగా విద్యార్ధి ఆత్మ హత్య మృతికి కారణాలు తెలియడం లేదు



# బాలుర రెసిడెన్సియల్ స్కూల్ లో డెంగు కేసు వైద్య శిభిరం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్

ఈరోజు ఆదిలాబాద్ పట్టణంలోని ట్రైబల్ వెల్ఫర్ రెసిడెన్సియల్ స్కూల్ మరియు కాలేజీ యందు డెంగు కేసు రావటంతో జిల్లా వైద్య మరియు ఆరోగ్యాధికారి డా నరేందర్ రాటోడ్ మరియు స్పెషల్ ఆఫీసర్ జక్కుల శ్రీనివాస్ గారు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది, కార్యక్రమం లో డా. సర్ఫరాజ్, సూపర్ వైజార్ ఆడే సురేష్, హెల్త్ అసిస్టెంట్ ఈశ్వర్ రెడ్డి, యం యల్ హెచ్ పి సౌజన్య, ఆశా ప్రమీల,సురేఖ, స్కూల్ ప్రిన్సిపాల్, స్టాఫ్ పాల్గొన్నారు



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332

సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక


## సంపాదకీయం

# భవిష్యత్ సోలార్‌దే!

ఇంధన వనరులు తరగిపోవడం, జలవిద్యుత్ ప్రాజెక్టులు ఖరీదైనవిగా మారడంతో ఇప్పుడు సోలార్ విద్యుత్‌పై దృష్టి పడింది. కేంద్రం కూడా సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇస్తోంది. అందుకు తగ్గట్లుగా వ్యక్తిగత ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీలు ఇస్తు న్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సోలార్‌పై పరి శోధ నలు పెరగాలి. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు సోలార్ పవర్ ఉత్పత్తిపై పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. అలాగే సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రీన్ ఎనర్జీ తమ ప్రాధాన్యంగా చెబుతున్నారు. ఇది సాకా రమైతే మంచి ఫలితాలు వస్తాయి. అలాగే సోలార్ ఎనర్జీ ఉత్పత్తి తో పాటు నిల్వ చేసుకునే అవకాశాలపైనా పరి శోధ నలు జరగాలి. కేంద్ర రాష్ట్రాలు కలసి ఈ దిశగా అడుగులు వేయాలి. సోలార్ విద్యుత్‌పై జాతీయ విధానాలకు ప్రయ త్నాలు చేయాలి. తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా గ్రామాలకు వెలుగులు విరజిమ్మాలి. అయితే ఇది జాతీయ సమస్య. దీనిపై జాతీయ విధానం రావాలి. సంప్రదాయ విద్యుత్‌తో పోలిస్తే సోలార్ విద్యుత్ ఖరీదైనదిగా చెబుతున్నారు. కానీ అధ్యయనం, పరిశోధనలు చేస్తే దీనిని చౌకగా తాయరు చేసే విధంగా అవకాశాలను అందిపుచ్చు కోవాలి. ఈ క్రమంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తిని చౌకగా ఉత్పత్తి చేసి దేశంలో మారుమూల గ్రామాల్లో సైతం వెలుగులు నింపేలా చేయవచ్చు. ఇది పాలకుల చిత్తశుద్ధి, సమర్థతపై ఆధారపడి ఉంటుంది. నిరంతర విద్యుత్ అంది తేనే ప్రగతి వేగం పుంజుకుంటుంది. భవిష్యత్‌లో మరిన్ని పరిశ్రమలు రావడానికి ఆస్కారం ఉంటుంది. నిజా నికి మనదేశంలో అనేక సహహజ వనరులు ఉన్నాయి. వాటిని ఉపయో గించాలి. నిరంతర విద్యుత్ సాధిస్తే దానికి అను బంధంగా అనేక విధాలుగా దేశం పురోగమిస్తుంది. సోలార్‌తో నడిచే వాహనాలు కూడా రాగలవు. ఎలక్ట్రిక్ వాహ నాలు మెల్లగా వస్తున్నాయి. దీని మార్కెట్ కూడా పెరుగు తోంది. దీంతో సోలార్ విద్యుత్ పెరిగితే అప్పుడు పెట్రో ఉత్పత్తులపైనా భారం తగ్గుతుంది. దేశంలోనే సోలార్ ఉత్పత్తుల కు మంచి ఆదరణ ఉంటుంది. నిజానికి రోడ్లు, మంచి నీరు, విద్యుత్ అన్ని గ్రామాలకు ఇవ్వగలిగితే అంతకు మించిన అభివృద్ధి మరోటి ఉండదు. మనదేశంలో వనరులకు కొదవ లేదు. సోలార్ అందుబాటులోకి వస్తే ...కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యత పెరుగుతుంది. అలాగే సోలార్ విద్యుత్ ఉత్పత్తిని కూడా చేపడుతున్న కంపెనీలు ముందుకు రాగలవు. పారిశ్రామిక సెజ్‌లలో ప్రత్యేక రాయితీలు కల్పించవచ్చు. దీంతో పెట్టుబడి దారు లకు ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే కంపెనీలను ప్రోత్సహించాలి. ఆ దిశంగా మన ఐఐటీలు పరిశోధనలు జరపాలి. దీనిపై పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మేకిన్ ఇండియా అంటున్న ప్రధాని మన ఐఐటిల్లో సోలార్ విద్యుత్ పరిశోధనలకు పెద్దపీట వేయాలి. అంతే కాకుండా ఉన్న పరిశ్రమలను సోలార్‌తో నడిపించే అవ కాశం ఉన్నవాటికి అదనంగా విస్తరించుకోవడానికి రాయి తీలు ఇచ్చి ప్రోత్సహించాలి. టెస్లా, మహీంద్రా, టాటా సహా అనేక కంపెనీలు విద్యుత్ వాహనాలు విడుదల చేస్తు న్నాయి. వీటికి ఛార్జింగ్ సమస్యలు ఉన్నాయి. విదేశాల్లో ముఖ్యంగా అమెరికా తదితర యూరోప్ దేశాల్లో ఉన్నట్లుగా దారిపొడవునా ఛార్జింగ్ స్టేషన్లు రావాలి. అప్పుడే విద్యుత్ వాహ నాలకు గిరాకీ పెరుగుతుంది. తద్వారా కర్బన ఉద్గా రాల విడు దల తగ్గతుంది. దేశంలో తొలి సారిగా ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆటోమోటివ్ టెక్నాలజీ ధృవీ కరణ పొందిన ఉత్పాదనతో ఎలక్ట్రిక్ వాహనాల ను విడుదల చేసింది. గుమ్మడిదల మండలం అన్నారం పారి శ్రామిక వాడ లోని సోలార్ ప్రీమియర్ మాడ్యుల్ పరిశ్రమ రాయితీలను సద్వినియోగం చేసుకోవడానికి అదనంగా మరో సోలార్ యూనిట్‌ను విస్తరించింది. పెట్టు బడులు పెట్టి ఉన్న పరిశ్రమను అదనంగా విస్తరించింది. దీంతో అదనంగా 200 మెగా వాట్ల విద్యుత్ తయారు చేయ నుంది. అంతే కాకుండా సోలార్‌తో నడిచే ఎలక్ట్రిక్ వాహ నాలను తయారు చేసి విడుదల చేశారు. అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. సోలార్ ఉత్పత్తి పెరిగితే పెట్రోల్, డీజిల్ వాహనాలకు స్వస్తి పలక నుంది. ఈ –వాహనాలు వస్తే వాయు కాలుష్యం తగ్గి పర్యా వరణం ను రక్షించే విధంగా మారనుంది. సోలార్ పరి శ్రమలను స్థాపించే వారికి రాయితీలను విస్తరిస్తామని కూడా ప్రభుత్వాలు ప్రకటించాయి. సంగారెడ్డి పరిశ్రమ వ్యాపార విస్తరణలో భాగంగా వచ్చే ఐదేండ్ల కాలంలో ఈ యూనిట్ సామార్థ్యాన్ని వెయ్యి మెగావాట్ల పెంచనున్నారు. దీంతో రాష్ట్రంలో నీటి విద్యుత్‌కు తోడుగా సోలార్ విద్యుత్ రానుంది. ఇందు కోసం రూ. 12 వందల కోట్ల పెట్టుబడితో ప్రత్యేక యూనిట్‌ను ఏర్పాటు కానుంది. పైలట్ ప్రాజెక్ట్‌గా పరి శ్రమలో సోలార్ వాహనాలు, అదనంగా సోలార్ విద్యుత్ ను తయారు చేయనున్నారు. దీని వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి.

## అంగట్లో అమ్మ తనం మెడికల్ మాఫియాలో

# తెలుగు రాష్ట్రాలు




సమయజ్యోతి ప్రత్యేకం తెలుగు దినపత్రిక

తెలుగు రాష్ట్రాల్లో మెడికల్ మాఫియా ఆగడాలు సర్కారి విభాగాలను సవాల్ చేసే స్థాయికి చేరాయి . రెండు రాష్ట్రాల్లో ఇప్పటికే అక్రమ కిడ్నీ మార్పిడి ఆపరేషన్లతో పాటు అడ్డా కూలీలపై కొత్త వాక్సిన్ల ప్రయోగం జరుగుతుండగా ఇదే సమయంలో ఆక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు, అక్రమ సరోగసీలు కొనసాగు తున్నాయి. తాజాగా సృష్టి ఆసుపత్రిలో ఐవిఎఫ్ పేరట చైల్డ్ ట్రాఫికింగ్ కూడా వెలుగు చూడడం సంచలనం రేపింది. శాస్త్ర, సాంకేతిక రంగంలో అనేక ఆవిష్కరణలకు నిలయంగా మారి సైన్స్ సిటీగా పేరుగాంచిన హైదరాబాద్ వైద్య రంగంలో తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందించే నగరంగా కూడా పేరుగాంచడం తెలిసిందే. ఇప్పటికే గచ్చి బౌలీ లోని ఏ ఐ జి ఆసుపత్రి ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చుకుంది జంట నగరాలు అయిన సికింద్ర బాద్ హైదరాబాద్ లలో ఎన్నో పేరు గాంచిన ఆసుపత్రులు వున్నాయి విదేశాల నుండి ఇక్కడికి వచ్చి ట్రీట్మెంట్ తీసుకుంటున్న వారి సంఖ్య ఎక్కువే ఇదే సమయంలో హైదరాబాద్లో పాటు ఎపి లోని విశాఖ విజయవాడ గుంటూరు నెల్లూరు తిరుపతి రాజమండ్రి కాకినాడ ఇంకొన్ని పట్టణాల లోనూ వైద్య పరంగా పురోగతి సాధించాయి ఇలా వైద్య పరంగా హైదరాబాద్లో పాటు విజయవాడ, వైజాగ్, గుంటూరు నగ రాలు ముందంజలో వుండగా దీనిని అందిపుచ్చుకుంటూ దేశ, విదేశాలలో మంచి పేరు, ప్రఖ్యాతులను అందుకుంటున్నాయి. అయితే ఇదంతా నాణానికి ఒకవైపుగా చెప్పాలి. ఇంకోవైపు మెడికల్ మాఫియా ఆగడాల గురించి ఎంతచెప్పినా తక్కువేననే విధంగా మారింది. ఇప్పటికే అక్రమ కిడ్నీ పరేషన్లు తెలుగు రాష్ట్రాల పోలీసు విభాగాలను కుదిపేస్తున్నాయి. హైదరాబాద్లో ఆలకనంద ఆసుపత్రిలో వెలుగుచూసిన అక్రమ కిడ్నీ ఆపరేషన్ల వ్యవహారం దేశ వ్యాప్తంగా సందలనం రేపింది. అనేక నగరాలకు చెందిన ప్రముఖ వైద్యులు ఈ స్కాంలో అరెస్టయ్యారు. ఆక్రమ కిడ్నీ ఆపరేషన్లకు ముందు వెలుగు చూసిన క్లినికల్ టెస్టు మరీ దారుణంగా వుంటున్నాయి. కొన్ని ఔషధ కంపెనీలు కొత్త వాక్సిన్లను అడ్డా కూలీలపై ప్రయో గించడం, ఈ సందర్భంగా కొందరు మరణించడం. జరిగింది పిల్లలు లేని దంపతులకు సరోగసి విధానం ద్వారా పిల్లలను కనడం జరిగింది పలు కంపెనీలపై కేసులు కూడా నమోద య్యాయి. దీని తరువాత అక్రమ లింగ నిర్ధారణ. లింగ నిర్ధారణను కేంద్రంతో పాటు అన్ని రాష్ట్రాలు నిషేధం విధించినా ఇది ఆగడం లేదు. దీని తరువాత సరోగసి స్కాం. బయట పడింది పదేళ్ల నుంచి సరోగసి స్కాం కొనసాగుతోంది. పిల్లలు లేని దంపతులకు సరోగసి విధానం ద్వారా పిల్లలను అందించేందుకు ఉద్దేశించిన ఈ విధానం వైద్య పరంగా సాధించిన అభివృద్ధి. అయితే దీనిని సృష్టి సహా కొన్ని అసుపత్రులు దుర్వినియోగం చేయడం వైద్య రంగానికి మాయనిమచ్చలా మారింది. సరోగసి కోసం బీద మధ్య తరగతికి చెందిన కొందరు మహిళలను కొందరు దళారులు మోసం చేస్తూ దండిగా సంపాదిస్తున్నారు. వీరికి కొన్ని అనుపత్రుల యాజమాన్యాలు సహకరిస్తున్నాయి. 2023లో వైజాగ్, హైదరాబాద్లోని సృష్టి ఆసుపత్రిలో ఈ గోల్ మాల్ గుట్టు రట్టయ్యింది. అప్పట్లో వైజాగ్ సిటీలోని యూనివర్సల్ సృష్టి అనుపత్రి ఆక్రమంగా శిశువుల విక్రయాలకు పాల్పడడం తెలుగు రాష్టాల్లో సంచలనం రేపింది. ఇదే సృష్టి ఆసుపత్రి తాజాగా ఐవిఎఫ్ పేరిట చైల్డ్ ట్రాఫికింగ్కు పాల్పడడం పోలీసులను షాక్ కి గురిచేసింది. సృష్టి ఆసుపత్రి సాగించిన అనైతిక విధానం తెలుగు రాష్ట్రాల్లో కొన్ని బడా అనుపత్రుల్లో కొనసాగుతున్న అడ్డగోలు విధానాలను మరోసారి తెరపైకి తెచ్చింది. అప్పట్లో వైజాగ్ లో గర్భంతో వున్న ఓ వితంతువు ప్రసవించాక తనకు పుట్టిన మగ బిడ్డను ఆసుపత్రి యాజమాన్యానికి ఇచ్చేసి ఒంటరిగా ఇంటికి రావడంతో శిశు వు విషయమై ఆరా తీసిన కుటుంబ సభ్యులు అసలు విషయం తెలుసుకుని దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సృష్టి ఆసుపత్రి గోల్మాల్ వ్యవహారాలు రట్టయ్యింది. తాజాగా ఇదే ఆసుపృతిలో మరో దారుణం రట్టయ్యింది. తెలుగు రాష్ట్రాల్లో పెరుగు తున్న మెడికల్ మాఫియా దారుణాలు తెలుగు రాష్టాల్లో పెరుగుతున్న మెడికల్ మాఫియా దారుణాలుతమకు పిల్లలు లేకపోవడంతో ఈ దంపతులు వారిని ఆశ్రయించారురెండేళ్ల క్రితం ఈ ఆసుపత్రి 76 మంది శిశువులను దేశ వ్యాప్తంగా అనేక నగరాలలో పిల్లలులేని దంపతులకు అమ్మినట్లు తేలింది. హైదరాబాద్ సృష్టి ఆసుపతిలో అద్దె గర్భం కోసం ముప్పయి లక్షల రూపాయలు చెల్లించి మోస పోయిన దంపతుల ఉదంతం వెలుగుచూసింది. పెళ్లయి చాలా కాలం అయినా తమకు పిల్లలు లేకపోవడంతో ఈ దంపతులు వైజాగ్ సిటీలో గల తమ ఆసుపత్రిలో మరో మహిళ ద్వారా అద్దె గర్భంతో పిల్లలను కనే సౌకర్యం కల్పిస్తామని నమ్మించి పది లక్షల రూపాయలు తీసుకుంది. ఇందులో భాగంగా వైజాగ్లోని ఓ వితంతువును ఆక్రమంగా సరోగసి ఊబిలో సృష్టి ఆసుపత్రి ఆమెకు మగ శిశు వు పుట్టగానే శిశువును తీసుకుంది. అనంతరం ఆ మహిళకు కొంత నగదు ఇచ్చి ఇంటికి పంపింది కాగా ఒప్పందంలో భాగంగా ఆ శిశువును సృష్టి ఆసుపత్రి యాజమాన్యం హైదరాబాద్ కు చెందిన దంపతులకు ఇవ్వాల్సి వుండగా అలా చేయకుండా అధిక డబ్బులకు ఆశపడి శిశువునువేరే దంపతులకు ఇచ్చింది. ఈ వ్యవహారంపై కూపీలాగిన వైజాగ్ సిటీ పోలీసులు కోల్కతా దంపతుల వద్ద వున్న శిశువును స్వాధీనం వేసుకుని, కన్నతల్లి ఒడికి చేర్చారు. ఇలా 75శిశువులను ఈ ఆసుపత్రి అనేక మంది దంపతులకు అమ్మినట్లు కనుగొన్న పోలీసులు ఇందులో 40కి పైగా శిశువులను స్వాధీనం చేసుకుని హెూంకు తరలించారు. ఈ మొత్తం వ్యవహారం రెండేళ్ల క్రితం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. సృష్టి ఆసుపత్రికి ముందు 2017 జూన్లో తొలిసారిగా హైదరాబాద్ లోని సాయికిరణ్ అనే కార్పొరేట్ ఆసుపత్రిలో సరోగసి స్కాం వెలుగు చూడడం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. అప్పట్లో వెలుగు చూసిన స్కాంలో 48 మంది మహిళలు సరోగసి ద్వారా గర్భం దాల్చగా, 30 మంది మహిళలపై దీనికి సంబంధించిన ప్రయోగాలు జరిగినట్లు నిర్ధారణ అయ్యిం ది. ఇక తాజా విషయానికి వస్తే కొన్ని అసుపత్రుల్లో యువకుల మంచి వీర్య కణాలు, యువతుల నుంచి అండా లను అక్రమంగా సేకరిస్తూ వాటిని ఫ్రిజ్ నేస్తూ ఐపిఎఫ్ ద్వారా తమ వద్దకు పిల్లల కోసం వచ్చే దంపతులకు వాడుతున్నట్లు పోలీసులు తెచ్చారు. హైదరాబాద్లో వెలుగుమాసిన స్కాం ఈ తరహాలోనే వుండడం గమనార్హం. తెలుగు రాష్ట్రాలు అయిన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో మెడికల్ మాఫియా అనేది ఇటీవల గణనీయంగా పెరిగిన సామాజిక సమస్యగా మారింది. విభిన్న టెస్టుల పేరుతో ప్రజలను మోసం చేయడం – అవసరం లేని స్కాన్‌లు, బ్లడ్ టెస్టులు చేయించడం. వ్యైద్యులు మందుల కంపెనీలతో కుమ్మక్కై ఎక్కువ ఖరీదు చేసే మందులను అంట గడుతూ వున్నారు ఈ మందులు వాడి కొత్త రోగాలు తెచ్చు కుంటున్నారు ప్రైవేటు ఆసుపత్రుల్లో అధిక బిల్లులు వసూలు చేయడం జరుగుతుంది కోట్ల రూపాయలు ఆర్జించి కార్పో రేట్ స్థాయిలో ఆసుపత్రులు కట్టి జలగల్లా పేద ప్రజల రక్తం తాగుతున్నారు రాష్ట్ర వ్యాప్తంగా నిబంధనలు పట్టకుండా గైనకాలజిస్టులు ఉంటూ అక్రమ మార్గం లో వీర్యం అండాలు సేకరిస్తున్నారు అమాయక గ్రామీణ మహిళలు బిచ్చగాళ్లను విద్యార్థులను ఎర వేస్తూ రికార్డ్స్ డేటా ను నేషనల్ రిజిస్టికి పంపకుండా అండ దానం చేసిన వారికి ముప్పయి వేలు వీర్య దాతలకు వెయ్యి నుండి మూడు వేల వరకు ఇస్తున్నారనే ప్రచారం ఉంది డోనర్ బ్యాంక్స్ లో నిబంధనలు పట్టించు కోవడం లేదు సంతాన సాఫల్య కేంద్రాలు వ్యాపార కేంద్రాలుగా మారాయి రాష్ట్ర వ్యాప్తముగ ఉన్న సంతాన సాఫల్య కేంద్రాలను తనిఖీ చేయాలి నిబంధనలు పాటించని వానిని సీజ్ చేయాలి సృష్టి ఆసుపత్రి డాక్టర్ నమ్రత సిబ్బందిని శిక్షించాలి

కామిడి సతీష్ రెడ్డి సోషల్
యాక్టివిస్ట్ భూపాల్ పల్లి జిల్లా
9848445134

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలం బాట

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాల వద్ద రైతు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ కిషన్ రైతులకు పలు భద్రత సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ సుందర్ రావు, లైన్ ఇన్స్పెక్టర్ రవీందర్, లైన్మెన్లు మల్లేష్, కంచెట్టి, సంతోష్, ఏఎల్ఎం గణపతి రైతులు పాల్గొన్నారు.



## ట్రాన్స్ఫార్మర్లు ధ్వంసం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండమండల కేంద్రంలోని నడిపి రోడ్డు దుబ్బ వ్యవసాయ క్షేత్రంలో గంజిగిరి రాజన్న, బానాజీ రాజేశ్వర్ లకు చెందిన 25 కెవి ,16 కెవి ట్రాన్స్ఫార్మర్లను గుర్తుతెలియని దుండగులు మంగళవారం రాత్రి ధ్వంసం చేసి వాటిలోని ఆయిల్, రాగి తీగలను చోరీ చేశారు. రైతులు బుధవారం ఉదయం ట్రాన్స్ఫార్మర్లు ధ్వంసం అయినట్లు గమనించి విద్యుత్ శాఖ ఏఈ కిషన్ కు సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఏఈ కిషన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.



# సబ్ సెంటర్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి : కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్



సబ్ సెంటర్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం ఆయన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లాలో మంజూరైన 16 పి.హెచ్.సి సబ్ సెంటర్ల నిర్మాణ పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. సిరిసిల్ల జిల్లాలో మంజూరైన 5 ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలలో 3 పి.హెచ్.సి లు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చామని, మరో పి.హెచ్.సి ప్రారంభానికి సిద్ధంగా ఉందని, గంభీర్ రావు పేట రూఫ్ దశలో ఉందని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాకు మంజూరైన 16 సబ్ సెంటర్లు మంజూరు కాగా 5 సబ్ సెంటర్ల నిర్మాణానికి స్థల సమస్యలు ఉన్నాయని తెలుసుకున్న కలెక్టర్ సంబంధిత మండల తహసిల్దార్ లతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి భూ సమస్యలను పరిష్కరించారు. పి.సెచ్.సి సబ్ సెంటర్ నిర్మాణ పనులు అదేవిధంగా గంభీరావుపేట్ పిహెచ్సి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ పంచాయతి రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పి.హెచ్.సి, సబ్ సెంటర్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు అందుబాటులో పెట్టిందని, పనులు ఆలస్యం కాకుండా ప్రత్యేక చొరవతో పని చేయాలని అన్నారు. అగ్రహారం, తిప్పపూర్ బస్టాండ్ ప్రాంతంలో కొత్త సబ్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. సమావేశంలో పిఆర్ ఈఈ సుదర్శన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ములుగు పల్లి విద్యార్థుల ప్రతిభ

సమయజ్యోతి ప్రతినిధి భూపాలపల్లి

భూపాల్ పల్లి జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ స్టేడియం లో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ములుగు పల్లి విద్యార్థులు ప్రతిభ కనపరచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు లాంగ్ జంప్ పోటీల్లో పి విక్కి జిల్లా స్థాయిలో మొదటి బహుమతి రన్నింగ్ పోటీలో వేముల రాజు తృతీయ బహుమతి సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్ అన్నారు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పి వెంకటేష్ శిక్షణలో పతకాలు సాధించారని అన్నారు ప్రపంచ జనాభా దినం సందర్భంగా జిల్లా స్థాయిలో రెండవ బహుమతి పొంది రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిన బొల్లి శివ గ్రీష్మ కి నగదు ప్రైజ్ మనీ అందచేశారు ములుగు పల్లి విద్యార్థుల ప్రతిభ సాధించడం పట్ల ఉపాధ్యాయ బృందం అనిల్ నాయక్ సకారం నాయక్ కామిడి సతీష్ రెడ్డి ఎస్ చంద్ర కల పెనుకుల యాదగిరి జి సుధాకర్ రెడ్డి ఆర్ట్ టీచర్ బోనాల వెంకటేష్ హర్షం వ్యక్తం చేశారు




# ఆకాంక్ష హాట్ - వోకల్ ఫర్ లోకల్"ఉత్పత్తుల ప్రదర్శన,అమ్మకంను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

జిల్లా కేంద్రం ఆదిలాబాద్ లోని టిటిడి కళ్యాణ మండపంలో బుధవారం "వోకల్ ఫర్ లోకల్" నినాదంతో నితి ఆయోగ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆకాంక్ష హాట్ ఉత్పత్తుల ప్రదర్శన,అమ్మకపు మహోత్సవాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన వివిధ స్టాల్స్ సందర్శించి,అక్కడ ఏర్పాటు చేసిన ఉత్పత్తుల తయారీ విధానాలను వివరంగా తెలుసుకున్నారు.ఈ ప్రదర్శనలో జిల్లా మహిళా స్వయం సహాయక బృందాలు (ఎస్ హెచ్ జి ఎస్),ఆదివాసీ కళాకారులు,గ్రామీణ పారిశ్రామికులు తయారు చేసిన మహువ లడ్డు,మిల్లెట్ బిస్కెట్లు,గిరిజన తేనె,చేతితో తయారైన జ్యూట్ బ్యాగులు వంటి అనేక సంప్రదాయ,స్వదేశీ ఉత్పత్తులు ప్రదర్శించబడ్డాయి.ఈ కార్యక్రమం జూలై 30 నుండి ఆగస్టు 3, 2025 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.ఆయన మాట్లాడుతూ "మన గ్రామీణ పారిశ్రామికులను ప్రోత్సహించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలన్నారు.వారు తయారు చేస్తున్న స్థానిక ఉత్పత్తులను చూసి,కొనుగోలు చేసి,వారికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ విషయాన్ని ప్రజలు విస్తృతంగా వినియోగించుకుని,స్థానిక పారిశ్రామిక రంగ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి,డిఆర్డీఓ రవీందర్,జిల్లా అధికారులు నీతి ఆయోగ్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో జూలై 30.

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం ఖానాపూర్ మండలంలోని సత్తెనపెల్లి గ్రామ రైతు వేదికలో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డులు పేదలకు వరంగా మారాయన్నారు. ఖానాపూర్ మండలంలో మొత్తం 1,669 కొత్త కార్డులు జారీ చేయడంతో పాటు 2,532 కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం జరిగింది. వచ్చే నెల నుంచే లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. ఇంకా అర్హులైన వారు మిగిలి ఉంటే, వారు దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటివరకు మండలంలో మొత్తం 4201 కొత్త కార్డులు మంజూరయ్యాయని వెల్లడించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గత పదేళ్లుగా కొత్త కార్డుల మంజూరుల్లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. పెన్షన్లు, రైతు రుణమాఫీ, యువకిరణాలు వంటి పథకాలు కార్డుల లేకపోవడంతో అర్హులకు మంజూరు కాలేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహాలక్ష్మి ఫ్రీ బస్సు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, రూ.500కి గ్యాస్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కడెం ప్రాజెక్టు మారమ్మత్తులకు 9కోట్ల 40 లక్షలు, సదర్మాట్ కెనాల్ మరమ్మతులకు రూ.39 లక్షలు, ఖానాపూర్ పట్టణానికి త్రాగునీటి సదుపాయం కోసం అమృత్ పథకం కింద రూ.20 లక్షలతో పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్, శాసనసభ్యులు కలిసి మహిళలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అలాగే మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇందిరా మహిళ పథకం కింద మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్, వైస్ చైర్మన్అ మాజీద్, పి ఏ సి ఎస్ చైర్మన్ శ్రీనివాస్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఎస్ఓ రాజేందర్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో సునీతతో పాటు పలువురు అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




# పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం ఆయన, ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రైమరీ స్కూల్, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, మధ్యాహ్న భోజనం వండే వంట గదులు, స్టోర్ రూమ్ లను స్వయంగా తిరిగి పరిశీలించారు. ప్రైమరీ స్కూల్ లోని విద్యార్థుల హాజరు వివరాలు స్వయంగా పరిశీలించి అటెండెన్స్ తీసుకున్నారు. పాఠశాలలో ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని తద్వారా అన్ అకాడమీ క్లాసులు ప్రారంభించడానికి వీలుగా ఉంటుందని తెలిపారు. పాఠశాలలో నిరూపయోగంగా ఉన్న బెంచీలను ఇతర పాఠశాలలకు, నిరుపయోగంగా ఉంచిన కుట్టు మిషన్ లను కలెక్టరేట్ కు తరలించాలని ఆదేశించారు.పాఠశాల ఆవరణలో గల ప్లే గ్రౌండ్ కు సిమెంట్ ఫ్లోరింగ్ చేయించాలని, విద్యార్థులు భోజనం చేయడానికి డైనింగ్ రూమ్ లో బెంచీలు ఏర్పాటు చేయాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తే, అవసరమైన నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. స్కూల్ డ్రైనేజీ పైప్ లైన్ మరమ్మత్తు చేయించాలని పేర్కొన్నారు. ప్రైమరీ పాఠశాలలో అంగన్వాడీ సెంటర్లలో గోడలకు వైట్ వాష్ చేయాలని కలెక్టర్ పంచాయతి సెక్రటరీని, అదేవిదంగా అంగన్వాడి సెంటర్లో లైటింగ్ సరిగా లేనందున వెంటనే ట్యూబ్ లైట్లు ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో గడ్డి మొక్కలు పిచ్చి మొక్కలు పెరగకుండా ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయాలని, మధ్యాహ్న భోజన పథకంలో భోజనం కట్టెల పై వండకుండా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశామని కావున వెంటనే గ్యాస్ స్టవ్ లను ఏర్పాటు చేసుకొని బిల్లులు కలెక్టరేట్ సమర్పించాలని హెడ్ మాస్టర్ కు తెలియజేశారు. హెచ్ఎం రాజిరెడ్డి, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థుల వినతిపై తక్షణమే స్పందించిన కలెక్టర్

## టీ.సీలు ఇచ్చేందుకు ప్రైవేట్ కళాశాల నిరాకరిస్తోందని ఫిర్యాదు

## అప్పటికప్పుడు ప్రైవేట్ కళాశాలకు వెళ్లి టీ.సీలు ఇప్పించిన జిల్లా పాలనాధికారి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి

నిజామాబాద్ బ్యూరో

ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ లో చేరిన విద్యార్థులకు బదిలీ సర్టిఫికెట్ ఇచ్చేందుకు ప్రైవేట్ కళాశాల నిరాకరిస్తోందని బాధిత విద్యార్థులు చేసిన ఫిర్యాదుపై కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తక్షణమే స్పందించారు. అప్పటికప్పుడు కలెక్టర్ తానే స్వయంగా ప్రైవేట్ కాలేజీకి వెళ్లి విద్యార్థులకు టీ.సీలు ఇప్పించారు. వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా కమ్మర్పల్లి మండల కేంద్రంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించిన సమయంలో కలెక్టర్ వాహనాన్ని గమనించిన బాధిత విద్యార్థులు కలెక్టర్ ను కలిసి తమ ఆవేదనను తెలియజేశారు. కమ్మర్పల్లిలోని శ్రీ భాషిత ప్రైవేట్ జూనియర్ కళాశాలలో గత ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరం చదివిన తాము, ఫీజు భారం భరించే స్థోమత లేక ఈ ఏడాది స్థానికంగా గల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సెకండ్ ఇయర్ లో చేరడం జరిగిందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అయితే టీ.సీ కోసం గడిచిన పక్షం రోజుల నుండి ప్రైవేట్ కాలేజీ చుట్టూ తిరుగుతున్నా, తమకు టీ.సీ ఇవ్వడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. తాము అన్ని ఫీజులు చెల్లించామని, అయినా కూడా సుమారు 15 మంది విద్యార్థులకు టీసీ ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో టీ.సీ అందించేందుకు ఈ రోజే (బుధవారం) చివరి గడువు అని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ అప్పటికప్పుడు ప్రైవేట్ కళాశాలకు వెళ్ళి నిర్వాహకులను నిలదీశారు. విద్యార్థులకు టీ.సీలు ఇవ్వకుండా పక్షం రోజుల నుండి ఎందుకు ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు వారికి నచ్చిన కాలేజీలో చదివే స్వేచ్ఛ ఉందని, సెకండ్ ఇయర్ కూడా ఇక్కడే చదవాలని బలవంతం చేయడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. విద్యార్థులకు ఇప్పటికిప్పుడు టీ.సీలు ఇవ్వాలని, లేనిపక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ ప్రసాద్ ను, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ను అక్కడికి పిలిపించుకుని విద్యార్థులకు వెంటనే టీ.సీలు ఇప్పించి, ప్రభుత్వ కాలేజీలో ప్రవేశాల ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.దీంతో విద్యార్థులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ చూపిన చొరవతో నిమిషాల వ్యవధిలో తమ సమస్య పరిష్కారం అయ్యిందని, ఫీజుల భారం పడకుండా, విద్యా సంవత్సరం నష్టపోకుండా తమను ఆదుకున్నారని హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. విద్యార్థుల వినతిపై కలెక్టర్ సత్వరమే స్పందించి, సమస్యను స్వయంగా దగ్గరుండి పరిష్కరించడం పట్ల స్థానికులు సైతం హర్షం వ్యక్తం చేశారు.



# ఆయిల్ పామ్ నర్సరీ సందర్శించిన కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో గల ఆయిల్ పామ్ నర్సరీని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి బుధవారం సందర్శించారు. నర్సరీలోని మొక్కలు ఆరోగ్యకరంగా పెరుగుతుండడం చూసి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. లక్షన్నర ఎకరాల విస్తీర్ణంలో పంటల సాగుకు సరిపడా మొక్కలు నర్సరీలో అందుబాటులో ఉన్నాయని నర్సరీ నిర్వాహకులు తెలిపారు. ఆయిల్ పామ్ పంట వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియజేస్తూ, రైతులు ఆయిల్ పామ్ సాగు విరివిరిగా చేపట్టేలా ప్రోత్సహించాలని కలెక్టర్ ఉద్యానవన శాఖ అధికారులకు సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని అన్నారు. కలెక్టర్ వెంట ఉద్యానవన శాఖ సంయుక్త సంచాలకులు శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.



# వృద్ధాశ్రమం వ్యవస్థాపకులు రాజారెడ్డి సంవత్సరీకం.. నివాళులర్పించిన వినయ్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

ఆర్మూర్ నియోజకవర్గ అంకాపూర్ గ్రామంలో బుధవారం లాలన వృద్ధాశ్రమం వ్యవస్థాపకులు పైపుల రాజారెడ్డి సంవత్సరీకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి హాజరై నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు అజ్జు భాయ్, జిమ్మి రవి, రాజు భాయ్, మారుతి రెడ్డి పాల్గొన్నారు.



# రవి ప్రతాప్ చౌలా కుటుంబాన్ని పరామర్శించిన చిన్నారెడ్డి, రాకేష్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

ఆర్మూర్ పట్టణం జర్నలిస్ట్ కాలనీలోని రవి ప్రతాప్ చౌలా ప్లానింగ్ బోర్డ్ చైర్మెన్ పిఆర్ఓ కుమార్తె రోషిణి చౌలా(26) గత శనివారం 19న హైదరాబాద్ లో గుండెపోటుతో ఆకాల మరణం చెందగా, బుధవారం 12వ రోజున పెద్ద కర్మ జరిగింది. ఈ సందర్భంగా స్టేట్ ప్లానింగ్ బోర్డు చైర్మెన్ జి. చిన్నారెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కుబుసం సినిమా డైరెక్టర్ గద్దర్ అవార్డ్ గ్రహీత శ్రీనాథ్, బిజెపి సీనియర్ నాయకులు అల్జాపూర్ శ్రీనివాస్, పుప్పాల శివరాజ్ కుమార్, మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొక్కెర భూమన్న న్యాయవాది జిజి రామ్ విచ్చేసి, రవి ప్రతాప్ చౌలా కుటుంబాన్ని పరామర్శించారు.



# రిజర్వేషన్ల చట్టబద్ధతకు.. ఢిల్లీ గడ్డపై బీసీ గర్జన

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**



స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కోటాపై కేంద్రం సానుకూల స్పందన రాకుంటే ఆందోళనకు కార్యాచరణం ఉంటుందని బుధవారం సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి వాట్స్ ఆఫ్ వేదికగా ప్రకటించారు. ఢిల్లీలోనే తేల్చుకోవాలని తెలంగాణ మంత్రివర్గం తీర్మానం చేసిందని,కాంగ్రెస్ ప్రజాప్రతినిధులంతా ఆగస్టులో ఢిల్లీ వెళ్లాలని నిర్ణయం జరిగిందని, బిల్లుల ఆమోదం కోసం రాష్ట్రపతిని సీఎం బృందం కలువనుందని పేర్కొన్నారు.

# కమ్మర్పల్లి, మోర్తాడ్ లలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్, జూలై 30 :**

కమ్మర్పల్లి, మోర్తాడ్ మండల కేంద్రాలలో కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కమ్మర్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, సహకార సంఘాల ఎరువుల గిడ్డంగులను కలెక్టర్ సందర్శించారు. ముందుగా కమ్మర్పల్లి పీ.హెచ్.సీని తనిఖీ చేసిన కలెక్టర్, వైద్యులు, సిబ్బంది హాజరును పరిశీలించారు. ఇన్ పేషంట్ వార్డు, లాబొరేటరీ, ఫార్మసీ గదులను తనిఖీ చేశారు. వ్యాక్సినేషన్, గర్భిణీ మహిళల వివరాల నమోదు, వారికి నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలు, సబ్ సెంటర్ల పరిధిలో కొనసాగుతున్న ఆరోగ్య సేవలు, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపడుతున్న ముందస్తు చర్యలు తదితర అంశాలపై పనితీరును సమీక్షించి, రికార్డులను పరిశీలించారు. ప్రతి గర్భిణీకి సంబంధించి రిజిస్ట్రేషన్ తప్పనిసరి జరగాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు గర్భం దాల్చిన ప్రతి మహిళ వివరాలు నమోదు చేయించి, వారికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిగేలా చూడాలన్నారు. గర్భం దాల్చిన మొదటి మూడు నెలల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోని వారిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. లింగ నిర్ధారణ కోసం ఎవరైనా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో జాప్యం చేసేందుకు అవకాశాలు



ఉన్నందున, క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే ఆశాలు, ఏఎన్ఎం లు నిశిత పరిశీలన చేయాలన్నారు. ఎక్కడైనా లింగ నిర్ధారణ, అబార్షన్ లు వంటివి జరుగుతున్నట్లు గమనిస్తే, పై అధికారులకు వెంటనే సమాచారం అందించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని, అన్ని రకాల మందులు సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే గర్భిణీలకు సాధారణ కాన్పులు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. అనంతరం కలెక్టర్ కమ్మర్పల్లి, మోర్తాడ్ మండల కేంద్రాల్లోని సహకార సంఘాల ఎరువుల గిడ్డంగులను తనిఖీ చేశారు. కమ్మర్పల్లి ఎరువుల గోడౌన్ లో స్టాక్ బోర్డుపై వివరాలు ప్రదర్శించకపోవడం గమనించిన కలెక్టర్, సొసైటీ కార్యదర్శిని నిలదీశారు. అప్పటికప్పుడు స్టాక్ వివరాలు రాయించారు. సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ రైతులకు సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలన్నారు.

# సైబర్ క్రైమ్ నియంత్రణపై సిపి సాయి చైతన్య అవగాహన

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

సైబర్ నేరాల నియంత్రణకు ప్రతి పోలీస్ అధికారి సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపర్చుకోవాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో బుధవారం ఆయన పోలీసులకు అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. ఫిషింగ్, వేరియంట్ ఫ్రాడ్స్, సోషల్ మీడియా మోసాలు వంటి నూతన పద్ధతులపై అప్రమత్తంగా ఉండాలి. ప్రతి కేసును సీరియస్‌గా తీసుకుని బాధితులకు తక్షణమే న్యాయం చేయాలి. సైబర్ సెల్‌ను బలోపేతం చేయాలి. ప్రతి పోలీస్ స్టేషన్‌లో సైబర్ నేరాలపై నిపుణులుగా ఏర్పడాలి. ప్రజలకు తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

1930 మరియు వెబ్సైట్ https://www.cyber-crime.gov.in ద్వారా వెంటనే ఫిర్యాదు చేయాల్సిన అవసరాన్ని ప్రజలకు తెలియజేయాలి. సైబర్ నేరాలపై సమగ్ర అవగాహనతోనే సమర్థవంతమైన చర్యలు తీసుకోవచ్చు. పోలీస్ సిబ్బంది, నిరంతరం నూతనమైన జ్ఞానం నేర్చుకోవాలని అన్నారు. ఇప్పటి వరకు నిజామాబాదు పోలీస్ కమీషనరేట్ పరిధిలోఏడు నెలలుగా మొత్తం 759 సైబర్ క్రైమ్




కేసులు నమోదు కాగా, 3.27 కోట్లకు పైగా కోర్ట్ ల ద్వారా సంబంధిత భాధితులకు డబ్బులు రిఫండ్ చేయడం జరిగింది. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించేటటువంటి సైబర్ వారియర్స్ కు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, హైదరాబాద్ " టీ షర్ట్స్"అందజేశారు.ఈ కార్యక్రమంలో వై. వెంకటేశ్వరరావు, డిఎస్పీ సైబర్ క్రైమ్ పిఎస్, మహమ్మద్ ముఖిద్ పాషా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, ఎం ప్రవళిక సబ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్ , శ్రీరామ్, సురేష్, నాగభూషణం, నరేష్ , ప్రవీణ్ , రాఘవేంద్ర, సుమలత, శృతి, రమ్య, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నరు.

# ప్రమాద నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

## : కడెం ప్రాజెక్టును సందర్శించిన ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో జూలై 30.**

ఎడతెరిపిలేని వర్షాల నేపథ్యంలో ఈరోజు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల కడెం ప్రాజెక్టు లోతట్టు ప్రాంతాన్ని ప్రత్యేకంగా సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. వరద ప్రవాహం పెరుగుతున్న దృష్ట్యా, అనుసంధానిత ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి ఆపత్కాల పరిస్థితులకు ముందుగానే తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.వరద ప్రవాహం పెరుగుతున్న దృష్ట్యా ప్రాజెక్టు పరిసర గ్రామాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

**జిల్లా ఎస్పీ సూచనలు**

ప్రజల భద్రతా దృష్ట్యా 24/7 పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి. ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు దాటేందుకు ప్రయత్నించవద్దు. జలా శయాలు, చెరువులు, కుంటలు చూడడానికి వెళ్లకూడదు – ప్రమాదానికి గురయ్యే అవకాశ ముంది. వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లే రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పొలాల్లో పడిపోయిన విద్యుత్తు తీగలతో ప్రమాదం కలిగే అవకాశం ఉన్నందున రైతులు చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఎక్కడైనా వరద ఉదృతి తలెత్తిన సందర్భంలో పోలీసు సిబ్బంది, అధికారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టి ప్రాణ నష్టం లేకుండా చూడాలని అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు

అత్యవసర సమయంలో డయల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్: 8712659555 ను సంప్రదించాలని సూచించారు.ఈ సందర్శనలో జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల తో



పాటు, కడెం ఎస్ఐ సాయి కిరణ్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండలం కిసాన్ నగర్ లోని గీత భక్తజనాశ్రమంలో బుధవారం బాల్కొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు జన్మదినం సందర్భంగా ఆశ్రమ భక్తులకు, ఆర్ డి పటేల్ బీడీ కంపెనీ కార్మికులకు, సిమెంట్ పైప్ పంపిణీ కార్మికులకు, సచివాలయ పారిశుధ్య కార్మికులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ చాకులింగం, కార్యదర్శి జీవన్, బాల్కొండ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దినేష్ పటేల్, కోశాధికారి వంశీ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు షేక్ రహీముద్దీన్, మధుసూదన్, సునీల్, సాయికుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మిషన్ వాత్సల్య పథకం..

## అనాధ పిల్లలకి ఉపకార వేతనాలు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో తల్లిదండ్రులను కోల్పోయిన 18 సంవత్సరాల లోపు బాలలకు ఉపకార వేతనాలు అందజేయడానికి బుధవారం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా 32 మంది లబ్ధిదారులను ప్రాథమికంగా గుర్తించి, వారి ధ్రువపత్రాలను పరిశీలించారు. వారి ఆర్థిక స్థితిగతులను ఆరా తీశారు. ఈ సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొని, ఎవరితో మాట్లాడి, వారి కష్ట నష్టాలను అడిగి తెలుసుకున్నారు. వారి బాధలను చూసి వారిని ధైర్యంగా చదువుకొని ముందుకు వెళ్లి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి వివరాలను తెలుసుకొని వారికి కావలసిన సదుపాయాల గురించి ఏర్పాటు చేయవలసిందిగా జిల్లా సంక్షేమ అధికారి పీ.లక్ష్మీరాజ్యంను ఆదేశించారు. వారికి ఇంటి జాగా స్థలం ఉంటే ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు, అవసరం ఉన్నవారికి హాస్టల్ సదుపాయం కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ అంజయ్య, సభ్యులు కాజ మోహినోదీన్, డిహబ్ కోఆర్డినేటర్ రోజా, డిసిపిఓ కవిత ఎల్సిపిఓ అంజయ్య పిఓ ఎన్ఐసీ గగన్ పిఓ ఐసి రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.



# నిరుపేద మహిళలకు కలెక్టర్ ఆర్థిక సహాయం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

అనారోగ్య కారణాలు, ఇల్లు లేకుండా, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నిరుపేద ఒంటరి మహిళలకు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్థిక భరోసానిచ్చారు. ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన తస్లీమా అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందుల వల్ల పిల్లలను పోషించడం ఇబ్బందిగా ఉందని, తంగళ్ళపల్లి మండలం చిన్నలింగాపూర్ గ్రామానికి చెందిన అనంతలక్ష్మి అనే మహిళ కంటి సమస్యలతో బాధ పడుతూ, పిల్లల పోషణ, తదితర ఇబ్బందులు ఉన్నాయని కలెక్టర్ ను కలిసి తమకు సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. మానవతా హృదయంతో స్పందించినకలెక్టర్, ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన తస్లీమా కు 20 వేల రూపాయలు, ఇల్లంతకుంట మండలం చిన్నలింగాపూర్ గ్రామానికి చెందిన అనంతలక్ష్మి కి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను బుధవారం కలెక్టరేట్ లో అందజేశారు. ఈ సందర్భంగా వారూ జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# లయన్స్ క్లబ్.. ఆశ్రమం పిల్లలకు అన్నదానం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

లయన్స్ క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు లయన్ డా.బాబురావు జన్మదినాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ బాల్కొండ ఫోర్ట్ ఆధ్వర్యంలో మహతి ఆశ్రమం పిల్లలకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు సల్లగరిగే రాజేందర్, సెక్రటరీ బోజన్న, ట్రేసరర్ భూస శ్రీనివాస్, లయన్స్ సభ్యులు చౌటి కిషన్, తౌటు గంగాధర్, భూస రత్నాకర్, అందే వెంకట గిరి, బారిగేడి మల్లేష్, కటిక శ్రీనివాస్, అల్లేం నర్సయ్య పాల్గొన్నారు.



# కాంప్లెక్స్ సమావేశాలు సద్వినియోగం చేసుకోవాలి: ఎంఈఓ బట్టు రాజేశ్వర్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఎంఈఓ బట్టు రాజేశ్వర్ ఆధ్వర్యంలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు జరిపారు. ముప్కాల్, బాల్కొండ మండల పిఎస్ ఉపాధ్యాయులకు గ్రంథాలయ నిర్వహణపై, బాల్కొండ ముప్కాల్ మెండోరా, ఆర్మూర్, ఆలూర్ మండలాల చెందిన హై స్కూల్ ఉపాధ్యాయులకు తెలుగు విషయంపై వేర్వేరుగా శిక్షణా ఇచ్చారు. ఉన్నత పాఠశాల రిసోర్స్ పర్సన్స్ నాగుల రాజేందర్ గౌడ్, సెక్రెటరీగ శ్రీలక్ష్మి, డా. ఓం ప్రకాష్, జిల్లా సౌర్స్ పర్సన్స్ బోయడ నరసయ్య, మండల రిసోర్స్ పర్సన్స్ రాస రవి, నటరాజ్ అవగాహన కల్పించారు.



# పేద విద్యార్థిని చదువుకు కలెక్టర్ ఆర్థిక సహాయం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

పేద విద్యార్థిని చదువు కోసం అవసరమైన ఫీజు చెల్లించేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన దుంపెట నాగరాజు – రమ దంపతుల కుమార్తె దక్షిత మధ్యప్రదేశ్ లోని కత్ని లో గల ఆల్ ఇండియా సైనిక్ పాఠశాల లో 7 వ తరగతి చదువుతుంది. 7 వ తరగతి కోసం 2 లక్షల 50 వేలకు పైగా ఫీజు చెల్లించాల్సి ఉండగా, తమది పేద కుటుంబం అని, తమ కుమార్తె చదువుకు ఆర్థిక సహాయం చేయాల్సిందిగాకలెక్టర్ ను విద్యార్థిని తల్లిదండ్రులు వేడుకున్నారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ విద్యార్థిని దక్షిత చదువు నిమిత్తం 1 లక్ష రూపాయల చెక్కును కలెక్టరేట్ లో విద్యార్థిని తండ్రి నాగరాజు కు అందజేశారు. ఉన్నత చదువులు చదివేందుకు దక్షిత కు తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు దక్షిత తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# మురికి కాల్వ ర్యాంపు దెబ్బ తినడంతో బైక్ ప్రమాదం,ఇద్దరికి గాయాలు

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

మురికి కాల్వ ర్యాంపు దెబ్బ తినడంతో బైక్ పై వెళుతున్న ఇద్దరు వ్యక్తులు ప్రమాదానికి గురై గాయాల పాలయ్యారు. ఈ సంఘటన ఆదిలాబాద్ పట్టణంలో బుధవారం యూసఫ్ ఖాన్ అనే బంగారి గూడ కు చెందిన వ్యక్తి ఖానాపూర్ లో ఉండే తన సోదరులను కలుసుకొని ఇంటికి బైక్ పై బయలుదేరిన సమయంలో ఖానాపూర్ చర్చి రోడ్డు నుండి సాత్నాల మెయిన్ రోడ్డు పైకి వెళుతున్న సమయంలో మూల మలుపు వద్ద ఉన్న మురికి కాలువ ర్యాంపు దెబ్బ తినడంతో బైక్ టైర్లు అందులో దిగబడి ప్రమాదానికి గురయ్యారు.ఆయనతోపాటు మహిళా కూడా గాయపడ్డారు. ప్రమాద సమయంలో అక్కడే తన ఆఫీసు వద్ద ఉన్న సామాజిక కార్యకర్త షేక్ అస్లం వారిని గమనించి ఆసుపత్రికి తరలించారు.షేక్ అస్లం మాట్లాడుతూ సోమవారం రోజు మున్సిపల్ కమిషనర్ సివిఎన్ రాజుకి ఆదిలాబాద్ లోని పలు కాలనీలోని మురికి కాలువలపై ఉన్న రాంపులు దెబ్బతిని ప్రమాదకరంగా మారాయని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని వినతి పత్రం అందజేశామని చెప్పారు.



# స్థానిక విజయం లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం

## బిసి రిజర్వేషన్ల బిల్లు గట్టెక్కితేనే నెరవేననున్న లక్ష్యం

## పార్టీలో ఉత్సాహం నింపేందుకు నేటినుంచి మీనాక్షి పాదయాత్ర

**రంగారెడ్డి,జూలై30(సమయజ్యోతి):**

బిసి రిజర్వేషన్లు ప్రకటించినా..రాష్ట్రపతి ఇంకా ఆమోదించలేదు. దీనిపై కేంద్రాన్ని నిందిస్తూ కాంగ్రెస్ ఉద్యమకార్యాచరణకు సిద్ధం అవుతోంది. ఢిల్లీలో ఆందోళన చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. 42శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోంది. బిజెపి మాత్రం ఇది ఆమోదయోగ్యం కాదనిచెబుతోంది. అందులో ముస్లిం రిజర్వేషన్లు తొలగించాలని చెబుతోంది. మొత్తంగా ఎవరి రాజకీయం వారిది. ఎవరి ఆలోచన వారిది. ఈ క్రమంలో ఆర్డినెన్స్ పాస్ కాకుంటే.. మావ్యూహం మాకుందని సిఎం రేవంత్ పదేపదే చెబుతున్నారు. అదేంటన్నది ఇప్పుడే తెలియదు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం స్థానాల్లో విజయం సాధించాల్సిందేనని పట్టుదలతో కాంగ్రెస్ పనిచేస్తోంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు సందేశాలు వెళ్లాయి. మరోవైపు ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ జూలై31 గురువారం నుంచి పాదయాత్రకు సిద్ధం అవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టు–కుని ఈ నెల 31 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకూ తొలి విడత పాదయాత్ర, పల్లె నిద్ర, శ్రమదానం చేయడానికి త్రిముఖ వ్యూహాన్ని ఆమె ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే క్వార్టర్‌లో సమావేశమయ్యారు. పది ఉమ్మడి జిల్లాల పార్టీ ఇన్‌ఛార్జిలు, పార్లమెంటు వారీగా నియమితులైన ఇన్‌ఛార్జిలుగా నియమితులైన ఉపాధ్యక్షులు, పిసిసి ప్రధాన కార్యదర్శులు, జిల్లా పార్టీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. పాదయాత్రలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని, జన సమీకరణ, భారీ ఏర్పాట్లు–, పెద్ద ఎత్తున కార్యకర్తల సమావేశం ఏర్పాటు– చేయడం గురించి మీనాక్షి సూచన చేశారు. ఈ నెల 31న రంగారెడ్డి జిల్లా పరిగిలో సాయంత్రం 5 గంటలకు పాదయాత్రకు ఆమె శ్రీకారం చుట్టనున్నారు. మీనాక్షి నటరాజన్‌తో పాటు– పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ నాయకులు, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లూ పాదయాత్రలో పాల్గొంటారు. దీనిని విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే పార్టీ నాయకులను, కార్యకర్తలు ఆమె పరుగులు పెట్టిస్తున్నారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్‌లోగా స్తానిక ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంది. అయితే మీనాక్షి పాదయాత్ర కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం ఉపయోగ పడుతుందో చూడాలి.



# ఐకెపి ఏపిఎం గంగాధర్ కు సిబ్బంది ఆత్మీయ సన్మానం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల ఐకెపి ఏపిఎంగా పది సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించి, జక్రాన్ పల్లి మండలానికి బదిలీపై వెళ్తున్న పి.గంగాధర్ కు, బుధవారము ఐకెపి సిబ్బంది తోపాటు మహిళా సమైక్య, సిఏలు, సీసీలు ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా సీసీలు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య అధ్యక్షురాలు, సీసీలు,సిఏలు ఐ కె పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# సిఎం రేవంత్‌తో మీనాక్షి భేటీ

## పాదయాత్రతో పాటు పలు అంశాలపై చర్చ

**హైదరాబాద్,జూలై30(సమయజ్యోతి):**

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో టీ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ బుధవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించారు. పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాట కార్యాచరణపై మాట్లాడారు. దాదాపు గంటన్నరపాటు- సుదీర్ఘంగా చర్చించారు. 31వ తేదీ నుంచి ఆగస్టు 4వ తేదీ వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర చేపట్టనుంది. ఆగస్టు 5,6,7 మూడురోజుల పాటు- 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికై- ఢిల్లీలో కార్యాచరణ రూపొందించారు. ఆగస్టు 5వ తేదీన పార్లమెంటు- ఉభయ సభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టు-బట్టే అవకాశం ఉంది. ఆగస్టు 6న జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకత్వం, బీసీ సంఘాల నాయకులు పాల్గొననున్నారు. ఆగస్టు 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేక రైలులో ప్రతీ నియోజకవర్గం నుంచి 50 మంది కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించారు. ఢిల్లీ పర్యటన అనంతరం తెలంగాణలో యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర కొనసాగనుంది.

# గొర్రెల పంపిణీ కుంభకోణం కేసు

## హైదరాబాద్‌లో పలుచోట్ల ఇడి దాడులు

**హైదరాబాద్,జూలై30(సమయజ్యోతి):**

గొర్రెల పంపిణీ కుంభకోణం కేసులో హైదరాబాద్‌లోని ఆరుచోట్ల ఈడీ సోదాలు చేపట్టింది. పశుసంవర్థక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, ప్రధాన నిందితుడు మొయినుద్దీన్, పలువురి ఇళ్లలో అధికారులు తనిఖీలు చేశారు. తొలుత ఈ కుంభకోణంపై ఏసీబీ కేసు నమోదు చేసింది. దీని ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. గొర్రెల పంపిణీతో రూ.700 కోట్ల అక్రమాలు జరిగినట్లు ఏసీబీ గుర్తించింది. 2015లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వేల మంది లబ్ధిదారులకు సుమారు రూ.4వేల కోట్ల విలువైన గొర్రెలను పంపిణీ చేసినట్లు- గణాంకాలు చెబుతున్నాయి. ఈ పథకంలో మొదటి నుంచి అధికారులు, దళారులు కుమ్మక్కయి నిధులు స్వాహా చేసినట్లు- ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. కొంత మంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు- రికార్డుల్లో చూపించి, ఆ నిధుల్ని ఈ ముఠా స్వాహా చేసింది. ఈ నిధుల్ని బినామీ ఖాతాల్లోకి మళ్లించి అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు వెల్లడైంది. ఈ కుంభకోణంలో కొందరు పెద్దల పాత్ర కూడా ఉన్నట్లు- ఏసీబీ, ఈడీ అనుమానిస్తోంది. ఈ క్రమంలో హైదరాబాద్‌లో 10 చోట్ల ఈడీ దాడులు కొనసాగుతుండటం హాట్ టాపిక్‌గా మారింది. సికింద్రాబాద్, బోయిన్ పల్లి, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో ఈడీ సోదాలు చేపట్టింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందనే ఆరోపణలతో గతంలో ఏసీబీ కేసు నమోదు చేసింది. అనంతరం ఈడీ రంగంలోకి దిగి ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈసీఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారడం, ఇతర రాష్ట్రాలకూ లింకులు ఉన్నాయనే ఆరోపణలు రావడంతో ఈడీ రంగంలోకి దిగింది. అందుకే మనీ లాండరింగ్ కేసుగా ఈడీ విచారణకు స్వీకరించింది. ఇప్పటికే ఈడీ అధికారులు గొర్రెల స్కీంకు సంబంధించిన పూర్తి వివరాలను కలెక్ట్ చేశారు. గొర్రెల పంపిణీ విధివిధానాలు, ప్రభుత్వ నిధుల చెల్లింపులకు సంబంధించిన వివరాలను సేకరించే పనిలో పడ్డారు. ఈ పథకాన్ని అమలు చేయడంలో ఆర్థిక అవకతవకలు చోటు- చేసుకున్నట్లు అవినీతి నిరోధక శాఖ తన దర్యాప్తులో గుర్తించింది.గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించిన తొలినాళ్ల నుంచే కొంతమంది అధికారులు, మధ్యవర్తులు కలిసి ప్రభుత్వ నిధులను దారి మళ్లించినట్లు- సమాచారం. అసలు లబ్ధిదారులకు నిధులు అందకుండా బినామీ ఖాతాల్లోకి చేరినట్టు- ఆధారాలు లభించాయి. కొంతమంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు- రికార్డుల్లో చూపించి ఆ మొత్తాన్ని అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు- ఏసీబీ దర్యాప్తులో తేలింది. ఈ వ్యవహారంలో అప్పటి పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ హస్తమూ ఉందనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.

# ఓటిటిల ద్వారా అశ్లీలతను సహించేది లేదు

## ఇప్పటి వరకు 43 ఓటిటి వేదికలను బ్లాక్ చేసాం

### లోక్‌సభకు వెల్లడించిన కేంద్రమంత్రి మురుగన్

**న్యూఢిల్లీ,జూలై30(సమయజ్యోతి):**

ఓటీటీ వేదికల్లో విచ్చలవిడిగా అందుబాటులో ఉన్న అభ్యంతరకర వీడియోలను కట్టడి చేయడాన్‌ఇన కేంద్రం సమర్థించింది. ఇది విచ్చలవిడిని అడ్డుకునే చర్యగా పేర్కొంది. అశ్లీలతను ప్రసరం చేయకుండా నిరోధించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు చేపడుతోంది. అశ్లీలత, అనైతికత, హింసను ప్రోత్సహించే కంటెంట్‌ను ప్రసారం చేసే పలు ఓటీటీ వేదికలపై కొరడా ఝుళిపిస్తోంది. ఇటీవల 24 యాప్‌లు, వెబ్‌సైట్లపై నిషేధించగా.. ఇప్పటివరకు 43 ఓటీటీ- వేదికలను బ్లాక్ చేసినట్లు కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ సహాయమంత్రి డా.ఎల్.మురుగన్ లోక్‌సభకు వెల్లడించారు. అశ్లీలత, హింస, సాంస్కృతిక అంశాలపై సున్నితమైన కంటెంట్‌ను నియంత్రించేందుకు చట్టపరమైన, నైతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టిన చర్యల్లో భాగంగానే 43 ఓటీటీ- ప్లాట్‌ఫారమ్‌లను నిషేధించినట్లు- పేర్కొన్నారు. చట్టాలను ఉల్లంఘించేలా ప్రసారం చేస్తున్న 43 ఓటీ-టీలపై సంబంధిత మంత్రిత్వశాఖలతో సంప్రదింపుల అనంతరం నిషేధం విధించినట్లు- తెలిపారు. ఓటీ-టీ- యాప్‌లు, సర్వీస్ ప్రొవైడర్లు తాము ప్రసారం చేసే కం-టె-ంట్‌పై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కేంద్రం ఇటీవల హెచ్చరించిన విషయం తెలిసిందే. ఓటీటీ- వేదికలు చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను ప్రసారం చేయరాదని తెలిపారు. ప్రసారం చేసే కంటెంట్‌ను వయస్సు ఆధారంగా వర్గీకరించాలని సూచించిన మంత్రి.. ఇది ఐటీ- చట్టంలో పేర్కొన్న నిబంధనల ప్రకారమే జరగాల్సి ఉంటుందన్నారు. పిల్లల వయస్సుకు తగని రీతిలో ఉన్న కంటెంట్‌ను నియంత్రిం చేందుకు తగిన రక్షణ చర్యలు, యాక్సెస్ నియంత్రణ చర్యలను అమలు చేయాలని ఆయా వేదికలకు సూచించారు.

--------------

# రైతుల విషయంలో రాజకీయాలు ఎందుకు

## -సవాళ్లు కాదు..యూరియా సరఫరా తెలుసుకోండి-రామచంద్రరావుకు మంత్రి తుమ్మల హితవు

**హైదరాబాద్,జూలై30(సమయజ్యోతి):**

రైతుల విషయంలో ఎలాంటి రాజకీయాలకు తావివ్వకూడదని ఎన్నిసార్లు తాను విన్నవించినా.. బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు వైఖరి మారడం లేదని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి రాష్ట్ర రైతాంగం యూరియా కోసం క్షేత్రస్థాయిలో తిప్పలు పడుతుంటే చేయని గొప్పలు చేసినట్లుగా చెప్పుకొంటు న్నారని, అది వారి అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. వ్యవసాయ రంగంపై కనీస అవగాహన లేకుండా భాజపా నేతలు మాట్లాడుతున్నారని అన్నారు. రాష్ట్రానికి 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేంద్రం సరఫరా చేసిందన్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. ఒక రాష్ట్రానికి పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ నిజానిజాలు తెలుసుకోకుండా మాట్లాడు తున్నారని అసహనం వ్యక్తం చేశారు. రామచంద్రరావుకు, భాజపాకి తెలంగాణ రైతాంగం పట్ల ఉన్న నిబద్ధతను ఏంటో తెలుస్తోందని ఎద్దేవా చేశారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్ మొత్తానికి కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేటాయించిందని గుర్తు చేశారు. ఇది తెలియ కుండా 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసిందని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తమ రాజకీయ లబ్ధి కోసం రైతులను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని భాజపా నాయకులకు హితవు పలికారు. ఇప్పటికే ఎన్నో సార్లు క్షేత్రస్థాయి పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటు-న్న ఇబ్బందులు, ఇతర లెక్కలతో సహా కేంద్ర రసాయన ఎరువులశాఖ మంత్రి, రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి, సహాయ మంత్రికి లేఖలు రాశామని.. తాజాగా రామచంద్రరావుకు కూడా లేఖ రాసినట్లు- తుమ్మల పేర్కొన్నారు. పంటల కాలాలు, ఎరువుల కేటాయింపు, సరఫరాలపై బీజేపీ నేతలు అవగాహన పెంచుకోవాలని సూచన చేశారు. బీజేపీ నేతలు చేస్తున్న రాజీనామ సవాళ్లు రాజకీయల కోసం కాకుండా ఎరువుల విషయంలో కేంద్రంపై ఒత్తిడి తేవడానికి వాడాలని హితవు పలికారు. తమ ప్రభుత్వం ప్రస్తుత ఖరీఫ్ కోసం కేటాయించిన ఎరువులు గురించి కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. కానీ రాష్ట్ర బీజేపీ నాయకులు మాత్రం అరిగిపోయిన గ్రామ ఫోన్ లాగా పదే.. పదే.. 2024-25 యాసంగి గురించి మాట్లడటం వారి అవివేకానికి అద్దం పడుతుందని విమర్శించారు. కేంద్రం స్లపై చేసిన యూరియా రాష్ట్రంలో పక్కదారి పట్టిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. బ్లాక్ మార్కెట్ కు తరలివెళ్లిందని నిరూపిస్తే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజీనామా చేస్తారా? అని ఆయన ప్రశ్నించారు. ఎరువుల కొరతకు సంబంధించి కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న విమర్శలు పూర్తిగా అసత్యమని అన్నారు.

# తమిళనాడు బిజెపి ఉపాధ్యక్షురాలిగా ఖుష్బూ

**చెన్నై,జూలై30(సమయజ్యోతి):**

ప్రముఖ సినీ నటి, భాజపా నాయకురాలు ఖుష్బూ సుందర్‌కు భాజపాలో ముఖ్యమైన పదవి దక్కింది. త్వరలో తమిళనాడు ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పార్టీపరంగా ఆమెకు కీలక పదవిని కట్టబెట్టారు. తమిళనాడు భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ఆమె నియమితులయ్యారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదంతో కొత్త రాష్ట్ర వర్గాన్ని నియమించినట్లు- ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నయనార్ నాగేంద్రన్ ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 14మంది నియమితులు కాగా.. ఈ జాబితాలో ఖుష్బూ సుందర్‌కు చోటు దక్కింది. అలాగే, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా ఐదుగురు, రాష్ట్ర కార్యదర్శులుగా 14 మందితో కూడిన జాబితాను నయనార్ నాగేంద్రన్ తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేసుకున్నారు. ఖుష్బూ ప్రస్తుతం జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా, భాజపా జాతీయ ఎగ్జిక్యూటివ్ కమిటీ- సభ్యురాలిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. వీటికి తోడు ఈ పదవి అదనంగా నిర్వహించనున్నారు.

# దారితప్పిన మహిళా టీచర్ అరెస్ట్

**ముంబై,జూలై30(సమయజ్యోతి):**

విద్యాబుద్ధులు నేర్పాల్సిన మహిళ టీచర్ దారితప్పింది. ఓ విద్యార్థితో అసభ్యంగా ప్రవర్తించింది. దీంతో పోలీసులు అమెను అరెస్ట్ చేశారు. నవీ ముంబై ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 35 ఏళ్ల మహిళ టీ-చర్ ఓ మైనర్ విద్యార్థికి ఇన్‌స్టాగ్రామ్‌తో పాటు- ఇతర సోషల్‌మీడియా అకౌంట్లకు అసభ్యకర సందేశాలు పంపించేది. అంతేకాక.. అతనికి సెమీ న్యూడ్‌గా కాల్స్ చేసేది. దీంతో సదరు విద్యార్థి తల్లిదండ్రులకు ఈ విషయాన్ని చెప్పాడు. వాళ్లు పోలీసులకు సమాచారం ఇచ్చారు. టీ-చర్ ప్రవర్తన తమ కుమారుడి మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపించినట్లు- ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు టీ-చర్‌ని అరెస్ట్ చేశారు. ఈ విద్యార్థితోనేనా.. లేక ఇతర విద్యార్థులతో కూడా ఇలాగే ప్రవర్తించేదా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గురుకుల విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరం

## సమస్యలపై చిత్తశుద్ది లేని సిఎం రేవంత్ రెడ్డి

### మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆందోళన

**హైదరాబాద్,జూలై30(సమయజ్యోతి):**

తెలంగాణలోని గురుకుల పాఠశాలల్లో చోటు చేసుకుంటున్న పరిణామాలపై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గురుకులాలను వెంటాడుతున్న సమస్యలు, విద్యార్థుల నిరసనలపై ఆయన తీవ్రంగా స్పందించారు. తెలంగాణ భవిష్యత్ రోడ్డెక్కిందని సీఎం రేవంత్ రెడ్డిపై నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. నాడు కేసీఆర్ పాలనలో గురుకుల విద్యార్థులు ఎవరెస్ట్ శిఖరాలు ఎక్కారు. నేడు ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తమ సమస్యల పరిష్కారం కోసం గురుకుల పాఠశాలల విద్యార్థులు రోడ్లెక్కుతున్నారు అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. గద్వాల జిల్లా అలంపూర్ మండలం పుల్లూరు గ్రామంలోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో తాగునీరు రాక ఉప్పు నీరు తాగుతున్నామని, పురుగుల అన్నం తింటు-న్నామని, మరుగుదొడ్లు సరిగ్గా లేక బహిర్భూమికి పంట పొలాల్లోకి వెళ్తున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తూ కలెక్టరేట్ ముట్టడికి బయలుదేరడం కాంగ్రెస్ పాలన వైఫల్యానికి నిదర్శనం అని నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. సమస్యల పరిష్కారం కోసం బడిపిల్లల పాదయాత్రను కూడా బెదిరించి విద్యార్థులను డీసీఎంలో ఎక్కించి వెనక్కి తీసుకెళ్లడం కాంగ్రెస్ సర్కార్ నిర్బంధానికి నిదర్శనం. సంక్షేమ గురుకుల పాఠశాలల నిర్వహణను ప్రభుత్వం గాలికి వదిలేసింది అని నిప్పులు చెరిగారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడలో గురుకుల విద్యార్థులు 150 మంది కలుషిత ఆహారం తిని ఆస్పత్రి పాలయిన ఘటన మరవక ముందే పుల్లూరు విద్యార్థులు రోడ్డెక్కడం ఈ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం. గురుకులాల్లో సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. పుల్లూరు గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలపై ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు.

# చురుకుగా ఖైరతాబాద్ గణేశ్ విగ్రహ పనులు

**హైదరాబాద్,జూలై30(సమయజ్యోతి):**

గణేశ్ ఉత్సవాలు దగ్గర పడుతుండటంతో ఖైరతాబాద్ బడా గణేశుడి విగ్రహం పనులు వేగం పుంజుకున్నాయి. ఈ సంవత్సరం 69 అడుగుల శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా స్వామి భక్తులకు దర్శనమివ్వనున్నారు. మూడు నెలల ముందే కర్రపూజతో ప్రారంభమైన ఈ పనులు శరవేగంగా ఊపందుకున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో పనులకు ఆటంకం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. ఖైరతాబాద్ బడా గణేశుడి విగ్రహం తయారీ పనుల గురించి స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు.

# నిండుకుండలా నాగార్జునసాగర్

## 26 గేట్లు ఎత్తి నీటి విడుదల

**నాగార్జునసాగర్,జూలై30(సమయజ్యోతి):**

నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. బుధవారం కూడా మొత్తం 26 క్రస్ట్ గేట్లు- ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్‌లోకి ఇన్ ఫ్లో 1,68,988 క్యూసెక్కులు, ఔట్ ఎ÷-లో 3,13,016 క్యూసెక్కులుగా ఉంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా.. ప్రస్తుతం 586.5 అడుగులు ఉంది. నీటి నిల్వ సామర్థం 312.04 టీ-ఎంసీలు కాగా.. ప్రస్తుతం 302.91 టీఎంసీల నీరు నిల్వ ఉంది. దీంతో సాగర్‌కు పర్యాటకుల రాక పెరుగుతోంది. ఇప్పటికే మంత్రులు ఉత్తమ్ తదితరులు పూజలు నిర్వహించి సాగర్ గేట్లు ఎత్తారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై దోబూచుటాల

## కాంగ్రెస్, బిజెపిల తీరుపై మండిపడ్డ వినోద్

**హైదరాబాద్,జూలై30(సమయజ్యోతి):**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో భాజపా, కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని బిఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. ఈ విషయంలో రెండు పార్టీలు ఇంకా మోసం చేయాలని చూస్తున్నాయని అన్నారు. ప్రధాని మోదీ, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అనుకుంటే గంటలోపు బిల్లుకు ఆమోదం లభిస్తుందని పేర్కొన్నారు. శాసనసభ, మండలి బిల్లు ఆమోదించిన అంశంపైనే ఆర్డినెన్స్ సాధ్యం కాదని.. కాంగ్రెస్, భాజపాలు బీసీలను ఎందుకు మోసం చేస్తున్నాయని ప్రశ్నించారు. ఇందిరా సహానీ కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిందని, చట్టసవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్‌లో చేరిస్తేనే న్యాయపరమైన రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్ల కోసం రాహుల్ గాంధీ లోక్ సభలో ప్రైవేట్ బిల్లు పె-÷-టటొ-చ్చు కదా అని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ అడగరు, మోదీ చేయరు, అన్నట్లు- కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఆర్టికల్ 243ఉలోని ఈ క్లాజ్‌కు సవరణ చేసినా కూడా బీసీ రిజర్వేషన్లు సాధ్యమవుతుందని వినోద్ తెలిపారు. ముఖ్యమంత్రిగా ఉండి ధర్నాలు అంటూ డ్రామాలు చేయాల్సిన అవసరం లేదని, రాహుల్ గాంధీతో కలిసి వెళ్లి మోదీని అడగాలని సీఎం రేవంత్‌కు సూచించారు. భాజపాకు చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ హయాంలో ఆమోదించిన, రేవంత్ రెడ్డి హయాంలో ఆమోదించిన బిల్లులను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. బిజెపి కూడా తన చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు.

# సింధునదిలో పడ్డ ఆర్మీ బస్సు

**శ్రీనగర్,జూలై30(సమయజ్యోతి):**

జమ్ము కశ్మీర్ లోని గండేర్‌బల్ జిల్లాలో కుల్లాన్ వద్ద బుధవారం ఇండో టిబెటన్ బార్డర్ కు చెందిన బస్సు అదుపు తప్పి సింధు నదిలో పడిపోయింది. ఐటీబిపి కి చెందిన జవాన్లను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తీసుకొచ్చేందుకు వెళ్తుండగా బస్సు ప్రమాదానికి గురైంది. బస్సులో ఉన్న ఐటిబిపి అధికారులంతా ప్రమాదం నుంచి బయటపడ్డారని అధికారులు చెప్పారు. అయితే బస్సులో ఎందరు ఉన్నారో తెలియలేదు. గాయపడిన డ్రైవర్‌ను సమీప ఆస్పత్రికి తరలించారు.

# గత యూపిఏ హయాంలో పాక్‌పై చర్యలేవీ

## -మోడీ మాత్రం దాడి చేసి భారత్ సత్తా చాటారు-రాజ్యసభ చర్చలో కేంద్రమంత్రి నడ్డా

**న్యూఢిల్లీ,జూలై30(సమయజ్యోతి):**

ముంబై పేలుళ్ల ఘటనను ఆర్‌ఎస్‌ఎస్‌తో కాంగ్రెస్ ముడిపెట్టడంపై కేంద్రమంత్రి నడ్డా మండిపడ్డారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, ఆయన సారథ్యంలోని యూపీఏ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఢిల్లీ, వారణాసి, ముంబై ఉగ్రదాడులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇది అప్పటి ప్రభుత్వ అచేనత్వాన్ని చాటుతుందని అన్నారు. కానీ ఇటీవల ఆపరేషన్ సిందూర్‌తో కేవలం 22 నిమిషాల్లోనే పాక్‌పై ప్రతీకారం తీర్చుకుందని, ఇది ఆన్ రికార్డ్ అని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలిపారు. పాకిస్థాన్‌కు ఆపరేషన్ సింధూర్ ద్వారా పీఎం మోదీ ఇచ్చిన గట్టి స్పందన ఇంతవరకూ చరిత్రలోనే లేదని అన్నారు. ఆపరేషన్ సింధూర్, పహల్గాం ఉగ్రదాడిపై రెండోరోజైన బుధవారంనాడు రాజ్యసభలో కొనసాగిన చర్చలో నడ్డా మాట్లాడారు. ఆక్సాయ్ చిన్‌పై పార్లమెంటులో అప్పటి ప్రధాని నెహ్రూ చేసిన వ్యాఖ్యలను కూడా నడ్డా తప్పుపట్టారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్‌ను విడగొట్టిన ఇందిరాగాంధీకి మనం కృతజ్ఞతలు చెబుతున్నామని, కానీ సిమ్లా ఎగ్రిమెంట్‌తో 15,000 చదరపు కిలోమీటర్ల భూమిని పాక్‌కు కట్టబెట్టారని విమర్శించారు. అసలు విషయం ఇలా ఉంటే పాకిస్థాన్‌కు కేంద్రం లొంగిపోయిందంటూ తమను విమర్శించడం విడ్డూరమన్నారు. సాయుధ బలగాలకు రాజకీయ నాయకత్వం దిశానిర్దేశర చేయడం ఎంతో ముఖ్యమని నడ్డా పేర్కొన్నారు. 2005 ఢిల్లీ వరుస బాంబు పేలుళ్లు, 2006 వారణాసి ఉగ్రదాడి, 2006 ముంబై లోకల్ రైళ్లలో బాంబు పేలుళ్లు జరిగినప్పుడు అప్పటి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇండియా-పాకిస్థాన్ మధ్య టెర్రర్ ట్రేడ్-టూరిజం కొనసాగాయని తప్పుపట్టారు. 2008లో అంత పెద్ద దాడి జరిగితే ఆవిషయాన్ని కనీసం 2009 ఎస్‌సీఓ సదస్సులో ప్రస్తావించ లేకపోయారని అన్నారు. రక్తం-నీరు కలిసి ప్రవహించవని జైశంకర్, అణ్వస్త్రాల పేరుతో భారత్‌ను బెదిరించలేరని, ఉగ్రవాదానికి పాల్పడేవారికి- దానికి మద్దతిచ్చేవారికి తేడా ఏమీ లేదని ప్రధానమంత్రి మోదీ చాలా స్పష్టంగా పాక్‌కు వార్నింగ్ ఇచ్చారని నడ్డా తెలిపారు. జమ్మూకశ్మీర్‌లో 370వ అధికరణ తర్వాత స్థానిక ఉగ్రవాదానికి తెరపడిందని నడ్డా తెలిపారు. 2010-14 మధ్య రాళ్లు రువ్వుడు ఘటనలు 2,654 చోటు-టేసుకున్నాయని చెప్పారు. అయితే గత మూడేళ్లుగా అలాంటి ఘటనలేవీ చోటు-చేసుకోలోదని అన్నారు. గత మూడేళ్లలో కశ్మీర్ లోయ మూతపడిన దాఖలాలు లేవని, ఇదంతా 370వ అధికరణ రద్దు ఫలితమేనని వివరించారు. ఉరీ సర్జికల్ దాడులపై మాట్లాడుతూ, ఉరీ దాడులకు పాల్పడ్డ వారిని విడిచి పెట్టే ప్రసక్తే లేదని ప్రధాని ప్రకటించడం, కేవలం మూడు రోజుల్లో సర్జికల్ దాడులు విజయవంతంగా నిర్వహించి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. 1947 తర్వాత పాక్‌కు ఇంత గట్టి సమాధానం ఇవ్వడం ఇదే ప్రథమమని చెప్పారు. ఇది మారుతున్న ఇండియా అని, రాజకీయ దృఢ సంకల్పం ఎవరికి ఉందో, ఏమి జరిగింతోందో అంతా చూస్తూనే ఉన్నారని అన్నారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత పాక్ వైఖరిని ఎండగడుతూ ప్రపంచ దేశాల్లో పర్యటించిన అఖిల పక్ష పార్టీలను ఆయన అభినందించారు.

# వెట్టి విముక్తి రాష్ట్రంగా తెలంగాణ

## -ఇందిరమ్మ ఇళ్లలో వారికి ప్రాధాన్యం-సిఎం దృష్టికి సమస్య తీసుకెళతా

## -రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్,జూలై30(సమయజ్యోతి):**



తెలంగాణను వెట్టి చాకిరీ విముక్తి రాష్ట్రంగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించిన కార్మికులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తుందని, ఆర్థిక సహకారం కూడా అందిస్తుందని ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికి ప్రతి ఏడాది కేటాయిస్తున్న 3500 ఇందిరమ్మ ఇళ్లలో వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరుతానని మంత్రి పేర్కొన్నారు. జాతీయ వెట్టి చాకిరి విముక్తి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ, తెలంగాణ అసంఘటిత కార్మికుల సంఘం, స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు బుధవారం నగరంలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి వెట్టిచాకిరి, అక్రమ రవాణా సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ను 8069 434343 ఆవిష్కరించారు. వెట్టి చాకిరిని నిషేధించి దశాబ్దాలు గడుస్తున్నా.. ఇప్పటికి కొనసాగడం అత్యంత దురదృష్టకరమని, మానవత్వానికి మచ్చ అని అభివర్ణించారు. ఇకనుంచి ఫిబ్రవరి 9న వెట్టి చాకిరి విముక్తి దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని మంత్రి ప్రకటించారు. వెట్టి చాకిరి, మానవ అక్రమ రవాణా ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని మంత్రి పేర్కొన్నారు. విముక్తి కలిగించిన కార్మికులకు తక్షణ ఆర్థిక సహాయం అందించనున్నామని, బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 200కు పైగా పెట్టి చాకిరి విముక్తి కార్మికులు పాల్గొన్నారు. వారు ఎదుర్కొన్న బాధల గురించి విన్న తర్వాత ప్రముఖ నటి, బ్లూ క్రాస్ వ్యవస్థాపకురాలు అమల అక్కినేని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి మాటలు తన మనసును కదిలించాయని, ఈ మహిళలకు తన పూర్తి సహకారం ఉంటు-ందని అమల ప్రకటించారు. కార్మిక శాఖ అదనపు కమిషనర్ గంగాధర్ మాట్లాడుతూ.. వెట్టిచాకిరికి పాల్పడుతున్న వ్యాపారులు, గుత్తిదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సునామతో భారీగా ఎగిసిపడ్డ అలలు

## తీరానికి కొట్టుకు వచ్చిన తిమింగలాలు-జపాన్ తీర ప్రాంతాన్ని అప్రమత్తం చేసిన అధికారులు

**మాస్కో,జూలై30(సమయజ్యోతి):**



సునామీ దెబ్బకు భారీ తిమింగలాలు తీరానికి కొట్టుకొచ్చి పడ్డాయి. రష్యా లో తూర్పు ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున వచ్చిన భారీ భూకంపం కారణంగా చుట్టుపక్కల దేశాలపై సునామీ అలలు విరుచుకుపడ్డాయి. పసిఫిక్ సముద్రంలో పుట్టుకొచ్చిన సునామీ జపాన్‌ను కూడా తాకింది. సముద్రంలో కల్లోలం తీవ్రతకు నీటి మధ్యలో ఉండాల్సిన భారీ తిమింగలాలు తీరంలోకి విసిరేసినట్లు పడ్డాయి. జపాన్‌లోని చింబా తీరంలోని దృశ్యాలు వైరల్‌గా మారాయి. మరోవైపు ఇప్పటికే రేడియేషన్ లీకేజీతో సమస్యాత్మకంగా మారిన ఫుకుషిమా డయిచీ అణుకేంద్రం నుంచి ఉద్యోగులను బయట సురక్షిత ప్రదేశాలకు తరలించారు. ఇప్పటికే జపాన్‌లోని పసిఫిక్ తీరంలో ఉన్న కొన్ని దీవులను సునామీ అలలు చేరుకొన్నాయి. టొకచాయ్ పోర్టులో 40 సెంటీమీటర్ల అలలు రాగా.. ఎరిమో పట్టణంలో 30 సెంటీమీటర్ల మేర అలలు వచ్చాయి. దీంతోపాటు- థోకు, కాంటో ప్రాంతాల్లో కూడా భారీ అలలు కనిపించాయి. హన్సంకిలో 30 సెంటీమీటర్ల ఎత్తున అలలు వచ్చినట్లు- ఎన్‌హెచ్‌కే పేర్కొంది. ఇషినోమొకి పోర్టులో 50 సెంటీ-మీటర్ల అలలు వచ్చాయి. ఇక తీర ప్రాంతాలకు సమీపంలో ఉన్న జపాన్ ఎయిర్ పోర్టులు కూడా సునామీ హెచ్చరికలతో అప్రమత్తమయ్యాయి. ఈశాన్య జపాన్‌లోని సెండాయ్ విమానాశ్రయాన్ని మూసివేశారు. ఈ ప్రాంతానికి వచ్చే విమానాలను దారి మరల్చారు. జపాన్ తీరంలో, 2011 మార్చిలో 9.0 తీవ్రతతో వచ్చిన శక్తిమంతమైన భూకంపం భారీ సునామీకి కారణమయ్యింది. ఆ సమయంలో సముద్ర అలలు 130 అడుగుల కంటే ఎక్కువ ఎత్తు ఎగిశాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఈ విపత్తులో సుమారు 20 వేల మంది ప్రాణాలు కోల్పోయినట్లు- అంచనా. మరో 2500 మంది ఆచూకీ లేకుండా పోయింది. 1.20 లక్షల ఇళ్లు పూర్తిగా నాశనం కాగా, 2.7 లక్షల నివాసాలు దెబ్బతిన్నట్లు- అంతర్జాతీయ నివేదికలు అంచనా వేశాయి. ఫుకుషిమా న్యూక్లియర్ ప్లాంటు కూడా దెబ్బతింది. దీంతో ఆ కేంద్రం తీవ్రంగా దెబ్బతిని భారీగా రేడియేషన్ లీకైంది. దీంతో కొన్నేళ్లపాటు- ఈ ప్రదేశం మొత్తం కలుషితమైంది. దీనిని శుభ్రం చేయడానికి.. కలుషితమైన నీటిని శుద్ధి చేసి సముద్రంలోకి విడుదల చేయడానికి సుదీర్ఘకాలం పట్టింది. మొత్తం జపాన్ వద్ద శుద్ధి చేసినట్లు- చెబుతున్న 1.34 మిలియన్ టన్నుల అణుజలాలు పోగుబడ్డాయి. వాటిని వివిధ దశల్లో శుద్ధి చేసి సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ఈ పక్రియ పూర్తికావడానికి 30 ఏళ్లు పడుతుందని అంచనా. ఈ అణుజలాల్లో ట్రిటీయం, కార్బన్-14 మూలకాలు ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# మహిళల పేదరిక నిర్మూలనకు కృషి

## సెర్ఫ్ ద్వారా పలు కార్యక్రమాలు అమలు

**హైదరాబాద్,జూలై30(సమయజ్యోతి):**

మహిళల పేదరికం నిర్మూలించేందుకు సెర్ప్ ద్వారా ఎన్నో కార్యక్రమాలను చేపట్టామని మంత్రి సీతక్క అన్నారు. మహిళా సంఘాలకు వేల కోట్ల రూపాయలు బ్యాంకుల నుంచి రుణ సదుపాయం కల్పించామని, వారి వడ్డీలను కూడా బ్యాంకులకు ప్రభుత్వమే చెల్లిస్తుందని వివరించారు. మహిళా సంఘ సభ్యురాళ్లకి రూ.10 లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల రుణ బీమా కూడా అమలు చేస్తున్నామని చెప్పారు. మహిళా స్వయం సహాయక సంఘం అంటే కేవలం ఆర్థిక స్వావలంబనే కాదని, అది మహిళల్లో సామాజిక భద్రతను, మానసిక ధైర్యాన్ని కలిగిస్తోందని అన్నారు. అన్ని విద్యాసంస్థల్లో లైంగిక వేధింపులు, మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ సర్వీస్ అథారిటీ- సభ్య కార్యదర్శి సిహెచ్ పంచాక్షరి, అదనపు డిజి మహేష్ భగవత్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. అంతకు ముందు మానవ అక్రమ రవాణాపై పోరాడుతున్న ప్రముఖులను మంత్రి సన్మానించారు.

## ఆపరేషన్ సిందూర్ పేరెలా పెడతారు

## రాజ్యసభ చర్చలో జయాబచ్చన్న విమర్శలు

**న్యూఢిల్లీ,జూలై30(సమయజ్యోతి):**

ఆపరేషన్ సిందూర్కు ఆ పేరు పెట్టడాన్ని సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ, వెటరన్ నటి జయా బచ్చన్ బుధవారంనాడు రాజ్యసభలో ప్రశ్నించారు. పహల్గాం ఉగ్రదాడులో పలువురు మహిళలు సిందూరం కోల్పోతే మీరు ఆపరేషన్ సిందూర్ అని పేరెలా పెడతారని ప్రశ్నించారు. పహల్గాం ఉగ్రదాడిపై పెద్దల సభలో రెండో రోజు జరుగుతున్న చర్చలో జయా బచ్చన్ మాట్లాడారు. పహల్గాంలోని బైసరాన్ వ్యాలీలో ఏప్రిల్ 22న ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఈ ఘటనలో పలువురు మహిళలు భర్తలను కోల్పోయి, నుదుట సిందూరానికి దూరమయ్యారని, అలాంటప్పుడు సిందూర్ అనే పేరు పెట్టడంలో ఔచిత్యం ఏమిటని ప్రశ్నించారు. దీంతో అధికార పార్టీ ఎంపీలు కొందరు జోక్యం చేసుకునే ప్రయత్నం చేయడంతో జయాబచ్చన్ సీరియస్ అయ్యారు. జయాబచ్చన్ పక్కనే కూర్చొన్న శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేది ఒక దశలో జయాబచ్చన్‌ను శాంతపరిచే ప్రయత్నం చేశారు. దీంతో జయా బచ్చన్ ఆమెవైపు చూస్తూ తనను వారించవద్దన్నారు. జయాబచ్చన్ వ్యాఖ్యలపై బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా మండిపడ్డారు. జయాబచ్చన్ మెండ్‌సైట్‌ను ప్రశ్నించారు.

# కాశ్మీర్‌లో మరో ఇద్దరు ఉగ్రవాదుల హతం

**శ్రీనగర్,జూలై30(సమయజ్యోతి):**

జమ్మూకశ్మీర్ లోని పూంచ్ ప్రాంతంలో బుధవారం ఉదయం ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ సంఘటనలో ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. పహల్గాం దాడిలో పాల్గొన్న ముగ్గురు ముష్కరులను ఆపరేషన్ మహాదేవ్ ద్వారా హతమార్చిన రోజుల వ్యవధి లోనే ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకోవడం గమనార్హం. ఈ ఆపరేషన్‌కు శివశక్తి అని కోడ్ పేరు పెట్టారు. ఎదురు కాల్పుల్లో మృతి చెందినవారిని లష్కరే తొయిబాకు చెందిన ఉగ్రవాదులుగా భావిస్తున్నారు. డేగ్వార్ సెక్టార్‌లో మల్దీవాలన్ ఏరియాలో మంగళవారం రాత్రి అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తుల కదలికలను గుర్తించినట్టు- భద్రతా బలగాలు పేర్కొన్నాయి. బుధవారం ఉదయం ఉగ్రవాదులు కాల్పులు ప్రారంభించ గానే ప్రతిఘటనగా తాము కాల్పులు చేపట్టామని భద్రతా దళాలు పేర్కొన్నాయి. బుధవారం ఆ ప్రాంతం గాలించగా ఉగ్రవాదుల మృతదేహాలు బయటపడ్డాయని చెప్పారు. మూడు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని , ఈ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది ' అని ఆర్మీకి చెందిన వైట్ నైట్ కార్ప్ ఎక్స్‌లో వెల్లడించింది. భారత్ లోకి చొరబడేందుకు ప్రయత్నించిన ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టు-బెట్టినట్టు- జమ్మూకశ్మీర్ డీజీపీ నళినీ ప్రభాత్ ధ్రువీకరించారు.

# భారీ వర్షాలతో అమర్‌నాథ్ యాత్రకు అంతరాయం

**శ్రీనగర్,జూలై30(సమయజ్యోతి):**

కశ్మీర్‌లో భారీ వర్షాల కారణంగా అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే పహల్గాం, బల్తాల్ రూట్లను బుధవారం అధికారులు రద్దు చేశారు. ప్రతికూల వాతావరణం కారణంగా జమ్ము నుంచి యాత్రకు వెళ్లే మార్గాన్ని కూడా గురువారం రద్దు చేయనున్నట్టు- అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నందున బల్తాల్, నున్వాన్/???ందన్‌వారి స్థావర శిబిరాల నుంచి యాత్రను రద్దు చేయడమైందని , అలాగే భగవత్‌నగర్ నుంచి బల్తాల్, నున్వాన్ శిబిరాల నుంచి గురువారం కూడా యాత్రను రద్దు చేస్తున్నట్టు- డిపిఆర్ డివిజనల్ కమిషనర్ రమేశ్ కుమార్ వెల్లడించారు.

## నటి నందినీ కశ్యప్ కారు ఢీకొని విద్యార్థి మృతి

## హిట్ అండ్ రన్ కేసులో నటి అరెస్ట్

**గౌహతి,జూలై30(సమయజ్యోతి)**

: హిట్ అండ్ రన్ కేసులో ప్రముఖ నటి అరెస్టయ్యారు. ఈ ఘటన అస్సాం రాష్ట్రం గువాహటిలో చోటు- చేసుకుంది. అస్సామీ నటి నందిని కష్యప్ 120 కిలోమీటర్ల కంటే వేగంతో కారు నడుపుతూ ఓ విద్యార్థిని ఢీ కొట్టింది. దీంతో విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న గువాహటి పోలీసులు నటిని మంగళవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. జులై 25న తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో నందిని కష్యప్ కారు నడుపుకుంటూ వెళ్తోంది. షూటింగ్‌ను ముగించుకొని ఇంటికి వెళు_ండగా.. గువాహటిలోని దఖింగావ్ ప్రాంతంలో ఆమె కారు 21 ఏళ్ల విద్యార్థిని ఢీ కొట్టింది. బాధితుడు గువాహటి మున్సిపల్ కార్పొరేషన్‌లో పార్ట్-టైమ్‌గా పనిచేస్తున్న నల్బరి పాలి-టె-క్నిక్ విద్యార్థి సమియుల్ హక్‌గా గుర్తించారు. ఈ ప్రమాదంలో విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. అయితే, గాయపడిన విద్యార్థికి సాయం చేసేందుకు కూడా నటి ముందుకు రాలేదు. ప్రమాదం అనంతరం కారు ఆపకుండా వెళ్లిపోయినట్లు- ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దీంతో కొందరు పారిశుద్ధ్య కార్మికులు నటి కారును వెంబడించగా.. కహిలిపారాలోని ఓ అపార్ట్‌మెంట్ వద్ద గుర్తించారు. అక్కడ ఆమె తన ఎస్‌యూవీ కారును దాచేందుకు ప్రయత్నించినట్లు- వారు ఆరోపించారు. ఈ క్రమంలో నటికి, కార్మికులకు మధ్య ఘర్షణ చోటు- చేసుకుంది. ఇక ఈ ప్రమాదంలో గాయపడిన బాధిత విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న రాత్రి మరణించాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నటి కారును సీజ్ చేశారు. నటిని విచారించగా.. ఈ కేసులో తన ప్రమేయాన్ని తోసిపుచ్చినట్లు- తెలిసింది.

# ముగిసిన చంద్రబాబు సింగపూర్ పర్యటన

## -నాలుగు రోజులపాటుపెట్టుబడులే లక్ష్యంగా చర్చలు-పలు సంస్థల ప్రతినిధుల సమక్షంలో ఒప్పందాలు

## -పర్యటన ముగించుకుని బయలుదేరిన బాబు బృందం

**అమరావతి,జూలై30(సమయజ్యోతి):**

పెట్టుబడులను ఆకర్షించటం, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతంగా పూర్తయ్యింది. మంత్రులు నారా లోకేష్ , పి.నారాయణ, టీజీ భరత్ సహా ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి సింగపూర్ లో నాలుగు రోజుల పాటు- అవిశ్రాంతంగా వివిధ సమావేశాలు, రౌండ్ టేబుల్ చర్చల్లో పాల్గొన్నారు. సింగపూర్ లోని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను సందర్శించి వాటిని రాష్ట్రంలో అమలు చేసేందుకు వీలుగా అధ్యయనం చేశారు. పర్యటనలో మొత్తం 26 కార్యక్రమాలకు సీఎం చంద్రబాబు, మంత్రులు హాజరయ్యారు. పర్యటన మొదటి నుంచి చివరి రోజు వరకూ క్షణం తీరిక లేకుండా ఆసాంతం రాష్ట్ర అభివృద్ధి కాంక్షతో నిరంతరం చర్చలు, సంప్రదింపులు జరిపారు. సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధాన మంత్రి, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్, అలాగే వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి టాన్ సీ లెంగ్, సెక్యూరిటీ-, హోం వ్యవహారాల మంత్రి కె.షణ్ముగం తదితరులతో సీఎం సమావేశమయ్యారు. ఏపీ-సింగపూర్ మధ్య సహకారాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలోనూ భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. గత పాలకుల చర్యల కారణంగా ఏపీ సింగపూర్ మధ్య దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించటంలో ముఖ్యమంత్రి సఫలీకృతం అయ్యారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులు మళ్లీ ఆంధ్రప్రదేశ్ వైపు తిరిగి చూసేలా చేయగలిగారు. గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు వచ్చినట్టు- అక్కడి ప్రభుత్వ ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించి చెప్పారు. నవంబరు 14-15 తేదీల్లో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు హాజరుకావాల్సిందిగా సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధుల్ని సీఎం ఆహ్వానించారు. సింగపూర్ లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులే పర్యటన ఆసాంతం ముఖ్యమంత్రి బృందానికి సహాయ సహకారాలు అందించారు. మరోవైపు సుర్బానా జురాంగ్, సెంబ్ కార్ప్, ఎస్ఐఏ ఇంజనీరింగ్, ఏఐ సింగపూర్, కెప్పెల్ కార్పోరేషన్, జీఐసీ, ఎస్ఎంబీసీ, కాపిటాల్యాండ్ ఇన్వెస్ట్మెంట్, ఎవర్సెండై ఇంజనీరింగ్, టామ్ సెక్, విల్మర్, టీవీఎస్ మోటార్స్, మండై వైల్డ్ లైఫ్, అదానీ పోర్ట్స్ తదితర కంపెనీల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలోని అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. పెట్టు-బడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల పాలసీల గురించి సీఎం అవగాహన కల్పించారు. భారతదేశంలో పెట్టు-బడులకు ఏపీ గమ్యస్థానంగా చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలోకి వచ్చే కంపెనీలకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు- సీఎం చెప్పారు. పట్టణాభివృద్ధి, ఐటీ-, ఏఐ, ఫినటెక్, మారి-టైమ్, పోర్ట్స్ మౌలిక సదుపాయాలపై నిర్వహించిన వేర్వేరు రౌండ్‌టేబుల్ సమావేశాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి ఇక్కడి వనరుల్ని వినియోగించుకుని పెట్టుబడులు పెట్టాలని సింగపూర్ పారిశ్రామిక వేత్తలను కోరారు. దీంతో పాటు- సింగపూర్ లోని ప్రతిష్టాత్మక హౌసింగ్ ప్రాజెక్టు బిడదారి ఎస్టేట్, జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్, టు-వాస్ పోర్టు, సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ను సీఎం బృందం సందర్శించింది. ఆయా ప్రాజెక్టుల్లో అమలు చేస్తోన్న అత్యుత్తమ, ఆధునిక విధానాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో ప్రవేశ పెట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించింది. మొత్తం పర్యటనలో సింగపూర్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా సమావేశం విశేషంగా నిలిచింది. పర్యటన ఆరంభంలో సింగపూర్ తో పాటు- సమీపంలోని ఐదు దేశాల నుంచి వచ్చిన తెలుగువారు ఆత్మీయ, అభిమానాలతో ముఖ్యమంత్రి బృందానికి ఘనస్వాగతం పలికారు. పర్యటన చివరి రోజైన బుధవారం కూడా సీఎం చంద్రబాబు, మంత్రులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్రానికి తిరుగు ప్రయాణం అయ్యారు. పర్యటన ముగించుకుని స్వదేశానికి బయల్దేరిన సీఎం చంద్రబాబుకు సింగపూర్ లోని తెలుగు ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన బసచేసిన హోటల్ కు తరలి వచ్చిన స్థానిక తెలుగు ప్రజలు.. వీడ్కోలు పలికే సమయంలో జై సీబీఎన్ అంటూ నినాదాలు చేశారు. మరోవైపు సింగపూర్ లోని తెలుగు ప్రజలు చూపిన ఆత్మీయతకు, ప్రేమాభిమానాలకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. సింగపూర్ నుంచి బయల్దేరిన సీఎం రాత్రి 10.30 గంటలకు హైదరాబాద్ చేరుకోనున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి వెంటనే బయల్దేరి రాత్రికే విజయవాడ చేరుకోనున్నారు.

# దళితుల హక్కులను కాపాడటమే లక్ష్యం

## ఎస్సీ కమిషన్ చైర్మన్ చైర్మన్ కెఎస్ జవహర్

**అమరావతి,జూలై30(సమయజ్యోతి):**

దళితుల హక్కులను కాపాడటమే లక్ష్యంగా ఎస్సీ కమిషన్ పనిచేస్తుందని ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ తెలిపారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో గల ఎస్సీ కమిషన్ ఆఫీస్ లో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం, కుల రహిత సమాజ నిర్మాణమే లక్షయంగా నిరంతరం పనిచేస్తామన్నారు. ఈ ఏడాది మొత్తం 135 ఎట్రాసిటీ- కేసులు వచ్చాయని, అదేవిధంగా 3 నెలల్లో 78 కేసులు వచ్చాయన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 13 ఎట్రాసిటీ- కేసులు వస్తే అందులో 3 కేసులు మాత్రమే నమోదు చేశారన్నారు. దీన్ని భట్టి చూస్తే అట్రాసిటీ- కేసులు వచ్చినా అధికారులు వాటిని నమోదు చేయడం లేదని అని అన్నారు. కొద్దిమంది అధికారులు కేసుల నమోదు చేయడంలో నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారని, ఫిర్యాదు దారుడు పోలీస్ స్టేషన్ కు వస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం లేదన్నారు. ఇలాంటి పరిస్థితులు మారాలని, అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి బాధలో ఉన్నవాడు తమ దగ్గరకు వస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేసి సవివరమైన రిపోర్టు పంపించాల్సి ఉందన్నారు. కమిషన్ చైర్మన్‌గా విశేషాధికారాలు ఉంటాయని, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిష్కారంలో రాజీపడేది లేదన్నారు. భూములకు సంబంధించి రీసర్వేలో పోలీసులకు ఏమైనా ఫిర్యాదులు వస్తే తీసుకోవాలన్నారు. రెసిడెన్షియల్ హాస్టల్స్ లో సీట్ల కోసం చాలా డిమాండ్ ఉందని 300 సీట్లకు గాను 3,000 మంది విద్యార్థులు అ÷-లపై చేసే పరిస్థితులు ఉన్నాయని, అధికారులు దీన్ని సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సుబ్రహ్మణ్యం హత్య విషయంలో ఎమ్మెల్సీ అనంత బాబు కేసు పై చర్యలు తీసుకోవాలని కోరారు. మృతి చెందిన డాక్టర్ సుధాకర్ విషయంలో కూడా అవసరమైన న్యాయం చేస్తామన్నారు. వేధింపులతో పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితులకు ఊరట నిచ్చేలా పోలీసులు వ్యవహరించి అట్రాసిటీ- పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. బాధితులు పోలీసు స్టేషన్ కు వస్తే కేసులు పెట్టడం లేదని, అధికారులు నిర్లిప్తింగా వ్యవహరిస్తున్నారన్నారు. కర్నూలు, నంద్యాలలో ఎక్కువగా అట్రాసిటీ- కేసులు వస్తున్నాయన్నారు.



# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులు

## వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు పెట్టుబడులతో రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కండి సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు



**అమరావతి,జూలై30(సమయజ్యోతి):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులున్నాయని...వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులను కోరారు. సింగపూర్ పర్యటన చివరి రోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో భారీ ఎత్తున పెట్టు-బడులు పెట్టి...కీలక కంపెనీలుగా ఉన్న కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ- అయ్యారు. రియలెస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరీశంకర్ నాగభూషణంలతో సీఎం చర్చించారు. అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ- పార్కులు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటు-కు అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వారికి వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల ద్వారా అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించుకున్నామనే అంశాన్ని సీఎం చర్చించారు. హైదరాబాద్-బెంగళూరు-అమరావతి-చెన్నైల మధ్య ఎయిర్ పోర్టు ఎకనమిక్ కారిడార్ గురించి సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మొత్తం ఐటీ- పార్కుల్లో 30-35 శాతం ఐటీ- పార్కుల్లో తాము పెట్టుబడులు పెట్టామని ఆ సంస్థ ప్రతినిధులు చంద్రబాబు దృష్టికి తెచ్చారు. రియల్ ఎస్టేట్ సహా పారిశ్రామిక రంగాల్లో ఏపీలో పెట్టు-బడులు పెట్టేందుకు కెపిటాల్యాండ్ ఇండియా ప్రతినిధులు ఆసక్తి కనబరిచారు. మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సంస్థతో జరిగిన సమావేశంలో వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ- కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు- వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వైజాగ్, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజం రంగంలో భాగస్వామ్యంతో వెళ్తే మంచి చక్కటి అభివృద్ధి సాధించవచ్చని ఆ గ్రూప్ సీఈఓ మైక్ బార్క్లేకు సీఎం సూచించారు. సింగపూర్ గార్డెన్ సిటీ-, జూ పార్క్ మోడళ్లను ఏపీలో అమలు చేసే అంశంపై సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. వైజాగ్‌లో డాల్ఫిన్ సిటీ-, అమరావతిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు- చేసేందుకు ప్రణాళికలతో వెళ్తున్నామని.. వాటిల్లో మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని కోరారు. ఈ మేరకు ఆయా రంగాల్లో ఏపీలో పెట్టు-బడులు పెట్టేందుకు బార్క్ లే సుముఖత వ్యక్తం చేశారు. ఇక పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టు-బడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పోరేషన్-÷ూఃఇఈ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపారు. లేపాక్షి, ఓర్వకల్లు ప్రాంతాల్లో ఏర్పాటు-చేయబోతున్న డ్రోన్ సిటీ-, డిఫెన్స్, సివిల్ ఎరో స్పేస్ కారిడార్ వంటి ప్రాజెక్టుల గురించి రాజీవ్ కన్నన్‌కు సీఎం వివరించారు. ఓర్వకల్లు, లేపాక్షిల్లోని ప్రాజెక్టులకు అవసరమైన మేరకు ఫైనాన్సింగ్ చేసే అంశంపై కన్నన్‌తో కీలక చర్చ జరిగింది. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పారిశ్రామి కారిడార్ల ప్రణాళికలకూ సహకారం అందించాలని సీఎం కోరారు. ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టు-బడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని రాజీవ్ కన్నన్ చెప్పారు. పెట్టుబడుల రంగంలో దిగ్గజ కంపెనీగా ఉన్న -టె-మాసెక్ హెల్డింగ్స్ సంస్థకు చెందిన పోర్ట్ ఫోలియో డెవలప్మెంట్, కార్పోరేట్ స్ట్రాటజీ విభాగం జాయింట్ హెడ్ దినేష్ ఖన్నాతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ఆ సంస్థ నుంచి సహకారం కోరారు. ఎంఎస్ఎంఈ రంగంలో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు భాగస్వాములుగా ఉండేందుకు టెమాసెక్ హెల్డింగ్స్ ఆసక్తి కనబరిచింది. అలాగే ఏపీఐఐసీతో కలిసి పనిచేస్తే అభివృద్ధికి మరింత ఉపయుక్తంగా ఉంటుందని సీఎం సూచించారు. దీంతోపాటు- వివిధ రంగాల్లో జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు చేపట్టే అంశంపైనా చంద్రబాబు-దినేష్ ఖన్నా మధ్య జరిగిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను దినేష్ ఖన్నాకు సీఎం వివరించారు. ఈ మేరకు వివిధ రంగాల్లో ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని ఖన్నా చెప్పారు. ఈ వరుస సమావేశాల్లో మంత్రులు నారాయణ, టీ-జీ భరత్, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా పంద్రాగస్ట్ వేడుకల నిర్వహణ

## గోల్కొండ కోటలో పకడ్బందీగా ఏర్పాట్లు

## అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు

**హైదరాబాద్,జూలై30(సమయజ్యోతి):**

పంద్రాగస్ట్ వేడుకలను పురస్కరించుకుని ఆగస్టు 15న గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సీనియర్ అధికారులతో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమరవీరుల స్మారక చిహ్నం వద్ద నివాళులు అర్పించనున్నారని, అనంతరం చారిత్రాత్మక గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారని, అందుకు కావాల్సిన ఏర్పాట్లపై అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని, ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరవుతున్న సందర్భంగా తగిన భద్రత ఏర్పాట్లు-, ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పండుగ స్ఫూర్తిని ప్రతిబింబించేలా తెలంగాణ శాసనసభ, హైకోర్టు, రాజ్ భవన్, సచివాలయం, తెలంగాణ తల్లి విగ్రహాలు వంటి ప్రముఖ ప్రభుత్వ భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని రోడ్లు, భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. గోల్కొండ కోటలో జరిగే అధికారిక వేడుకల్లో భాగంగా రాష్ట్ర వారసత్వం, దేశభక్తిని ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని సాంస్కృతిక శాఖను ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను దృష్టి పెట్టు-కొని అందుకు అవసరమైన అగ్నిమాపక భద్రతా సిబ్బంది, అగ్నిమాపక పరికరాలను అందుబాటు-లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అగ్నిమాపకశాఖ అధికారులను ఆదేశించారు.దినోత్సవ వేడుకలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల గౌరవం మరియు వైభవాన్ని కాపాడటానికి ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.








# అగ్రస్థానంలో అభిషేక్ శర్మ

## బుమ్రా, జడేజా

## ఐసీసీ టీ20, టెస్టు ర్యాంకింగ్స్ విడుదల

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్?లో టీమ్ ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ అగ్రస్థానంలో నిలిచాడు. ఆసీస్ ప్లేయర్ ట్రావిస్ హెడ్ (814)ని వెనక్కినెట్టి ఒక స్థానం మెరుగుపర్చుకుని అభిషేక్ (829) టాప్?లోకి దూసుకొచ్చాడు. గత ఏడాది టీ20 ర్యాంకింగ్స్?లో అగ్రస్థానంలో ఉన్న ట్రావిస్ హెడ్, ఇటీవల విండీస్?తో జరిగిన ఐదు టీ20ల సిరీస్?కు దూరమయ్యాడు. దీంతో అతను ఒక స్థానం దిగజారి రెండో స్థానానికి పడిపోయాడు.కాగా, ఐసీసీ బుధవారం టెస్టు, టీ-20 2025 ర్యాంకింగ్స్?ను విడుదల చేసింది. ఇందులో టీమ్ ఇండియా ప్లేయర్లు అదరగొట్టారు. టీమ్ ఇండియా స్టార్ ప్లేయర్ రవీంద్ర జడేజా టెస్ట్ ఫార్మాట్?లో ప్రపంచ నంబర్ వన్ ఆల్ రౌండర్?గా నిలిచాడు. బంగ్లాదేశ్?కు చెందిన మెహిదీ హసన్ మిరాజ్ 305 పాయింట్లతో రెండో ప్లేస్?లో ఉన్నాడు. అతడి కంటే 117 ఎక్కువ రేటింగ్ పాయింట్లు సాధించి 422 పాయింట్లతో జడ్డూ ఫస్ట్?లో నిలిచాడు. మూడో స్థానంలో బెన్ స్టోక్స్, నాలుగో ప్లేస్ ముల్డర్, ఐదో స్థానంలో ప్యాట్ కమిన్స్ ఉన్నారు. మాంచెస్టర్?లో జరిగిన నాలుగో టెస్ట్?లో తన కెరీర్?లో తొలి అంతర్జాతీయ శతకాన్ని నమోదు చేసిన వాషింగ్టన్ సుందర్, ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్?లో ఏకంగా 8 స్థానాలు ఎగబాకి 14వ స్థానంలో ఉన్నాడు. ఈ అద్భుత ప్రదర్శనతో సుందర్ అందరి దృష్టిని ఆకర్షించాడు.ఇక, టెస్టు ర్యాంకింగ్స్?లో ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్? జో రూట్ టాప్ ప్లేస్?ను నిలబెట్టుకున్నాడు. టీమ్ ఇండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ మెరుగుపర్చుకుని ఏడో స్థానంలో నిలిచాడు. యశస్వీ జైస్వాల్ మూడు స్థానాలు దిగజారి ఎనిమిదో ర్యాంక్?లో ఉన్నాడు. గిల్ తొమ్మిదో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్ ఆటగాడు బెన్ డకెట్ ఐదు స్థానాలు ఎగబాకి పదో ర్యాంకుతో సరిపెట్టుకున్నాడు. కివీస్ బ్యాటర్ కేన్ విలియమ్సన్, ఇంగ్లాండ్ ప్లేయర్ హ్యారీ బ్రూక్, ఆసీస్ స్టార్ స్టీవ్ స్మిత్, దక్షిణాఫ్రికా కెప్టెన్ బవుజా టాప్-5లో ఉన్నారు. టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్?లో టీమ్ ఇండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రా టాప్?లో కొనసాగుతున్నాడు. భారత పేస్ సంచలనం బుమ్రా 898 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. రబాడ, కమిన్స్, హాజిల్ వుడ్, అలీ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. రవీంద్ర జడేజా ఒక స్థానాన్ని మెరుగుపరుచుకుని 14వ ప్లేస్?లో నిలిచాడు.టీమ్ ఇండియా ఎడమచేతి వాటం బ్యాటర్ అభిషేక్ శర్మ 829 రేటింగ్ పాయింట్లతో ఒక స్థానం ఎగబాకి టాప్?లో ఉన్నాడు. ఆసీస్ బ్యాటర్ హెడ్ 814 పాయింట్లతో ఒక స్థానం దిగబాకి రెండో స్థానంలో నిలిచాడు. తిలక్ వర్మ (3), సూర్యకుమార్ యాదవ్ (6) టాప్-10 లో చోటు దక్కించుతున్నారు.

# బెన్ స్టోక్స్, జోఫ్రా ఆర్చర్ అవుట్!!

## ఐదో టెస్టు కోసం

## ఇంగ్లాండ్ జట్టు ప్రకటన


ఇంగ్లండ్ భారత్‌తో జరిగే ఐదో టెస్ట్ కోసం తమ ప్లేయింగ్ లెవెన్‌ను ప్రకటించింది. ఆశ్చర్యకరంగా, కెప్టెన్ బెన్ స్టోక్స్ జట్టు నుంచి అవుట్ అయ్యారు. బెన్ స్టోక్స్ స్థానంలో ఓలీ పోప్ ఐదో టెస్ట్‌లో కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. ప్లేయింగ్ లెవెన్‌లో స్టోక్స్ స్థానంలో యువ స్టార్ బ్యాట్స్‌మన్ జాకబ్ బెథెల్‌కు అవకాశం లభించింది. స్టోక్స్‌తోపాటు స్పిన్ ఆల్ రౌండర్ లియామ్ డాసన్ కూడా ఐదో టెస్ట్ నుంచి వైదొలిగాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదో టెస్ట్ మ్యాచ్ జులై 31 నుంచి ఆగస్టు 4 వరకు లండన్‌లోని కెన్నింగ్టన్ ఓవల్‌లో జరుగుతుంది. ఇంగ్లండ్ ఈ టెస్ట్ మ్యాచ్ కోసం నలుగురు ఫాస్ట్ బౌలర్లను తమ ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేర్చింది. ఇంగ్లీష్ జట్టులో ఒక్క స్పిన్నర్ కూడా లేకపోవడం కూడా ఆశ్చర్యకరం. అదే సమయంలో, భారత జట్టు ఈ మ్యాచ్‌లో ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగే అవకాశం ఉంది.ఇంగ్లండ్ డేంజరస్ ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ కూడా ఐదో టెస్ట్ నుంచి దూరమయ్యాడు. అతని స్థానంలో యువ ఫాస్ట్ బౌలర్ జోష్ టంగ్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేరాడు. మొత్తం నలుగురు ఆటగాళ్లను ఐదో టెస్ట్ నుంచి తొలగించారు. ఇందులో ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్, బ్రైడన్ కార్స్, కెప్టెన్ బెన్ స్టోక్స్, స్పిన్ ఆల్ రౌండర్ జోఫ్రా ఆర్చర్ ఉన్నారు. వీరందరి స్థానంలో జాకబ్ బెథెల్, గస్ అట్కిన్సన్, జేమీ ఓవర్టన్, జోష్ టంగ్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేరారు. ఐదో టెస్ట్ కోసం ఇంగ్లండ్ ప్లేయింగ్ ఎలెవన్- జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఓలీ పోప్ (కెప్టెన్), జో రూట్, హ్యారీ బ్రూక్, జాకబ్ బెథెల్, జేమీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, గస్ అట్కిన్సన్, జేమీ ఓవర్టన్, జోష్ టంగ్.భారత్, ఇంగ్లండ్ మధ్య టెస్ట్ సిరీస్‌లో చివరిదైన ఐదో టెస్ట్ మ్యాచ్ లండన్‌లోని కెన్నింగ్టన్ ఓవల్‌లో జూలై 31న ప్రారంభమై ఆగస్టు 4 వరకు జరుగుతుంది. ఆతిథ్య ఇంగ్లండ్ సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో ఉంది. సిరీస్‌ను కోల్పోకుండా ఉండాలంటే టీమ్ ఇండియా ఈ మ్యాచ్‌లో తప్పనిసరిగా గెలవాలి, ఒకవేళ ఈ టెస్ట్ డ్రాగా ముగిసినా సిరీస్ ఇంగ్లీష్ జట్టుకే దక్కుతుంది.

### 5వ టెస్ట్ కోసం ఇంగ్లాండ్ ఆడే 11:

జాక్ క్రాలే, బెన్ డకెట్, ఒల్లీ పోప్ (కెప్టెన్),జో రూట్, హ్యారీ బ్రూక్, జాకబ్ బెథెల్, జామీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, గస్ అట్కిన్సన్, జామీ ఓవర్టన్, జోష్ టంగ్




# ఆస్ట్రేలియా పేసర్ జాన్ హేస్టింగ్స్ చెత్త రికార్డు



వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ 2025 టోర్నమెంట్‌లోని 14వ మ్యాచ్ క్రికెట్ చరిత్రలో ఒక వింత సంఘటన ఎప్పటికీ గుర్తుండిపోతుంది. లీసెస్టర్‌లోని గ్రేస్ రోడ్ మైదానంలో పాకిస్తాన్ ఛాంపియన్స్, ఆస్ట్రేలియా ఛాంపియన్స్ మధ్య జరిగిన ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ ఛాంపియన్స్ 10 వికెట్ల తేడాతో భారీ విజయం సాధించింది. అయితే, మ్యాచ్ ఫలితం కంటే కూడా ఆస్ట్రేలియా ఛాంపియన్స్ పేసర్ జాన్ హేస్టింగ్స్ వేసిన 18 బంతుల ఓవర్ గురించే పెద్ద చర్చ నడుస్తోంది. ఎందుకంటే, ఆ ఓవర్ పూర్తి కాకముందే మ్యాచ్ ముగిసిపోయింది.ఆస్ట్రేలియా ఛాంపియన్స్ తరఫున 8వ ఓవర్ వేయడానికి వచ్చిన జాన్ హేస్టింగ్స్, తన బౌలింగ్‌తో క్రికెట్ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు. ఈ ఓవర్‌లో అతను ఏకంగా 12 వైడ్‌లు, ఒక నో బాల్ వేశాడు. అంటే, 13 ఎక్స్ ట్రా బాల్స్. మొత్తంగా అతను 18 బంతులు వేశాడు.. కానీ అందులో కేవలం 5 బంతులు మాత్రమే వేశాడు. ఆ ఓవర్ పూర్తి కాకముందే పాకిస్తాన్ ఛాంపియన్స్ జట్టు సులువుగా లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించింది. హేస్టింగ్స్ ఈ ఓవర్‌లో 20 పరుగులు సమర్పించుకోవడమే కాకుండా, మ్యాచ్ కూడా ముగిసిపోయింది.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్తాన్ ఛాంపియన్స్ కెప్టెన్ షోయబ్ మాలిక్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అతని నిర్ణయం సరైనదే అని నిరూపితమైంది. ఆస్ట్రేలియా ఛాంపియన్స్ జట్టు కేవలం 74 పరుగులకే కుప్పకూలింది. మొత్తం జట్టు 11.5 ఓవర్లలోనే పెవిలియన్ చేరింది. పాకిస్తాన్ మాజీ స్పిన్ దిగ్గజం సయీద్ అజ్మల్ తన అద్భుతమైన బౌలింగ్‌తో 6 వికెట్లు పడగొట్టగా, ఇమాద్ వసీం 2 వికెట్లు తీసుకున్నాడు. కంగారూ ఛాంపియన్స్ జట్టు తరఫున బెన్ డంక్ అత్యధికంగా 26 పరుగులు చేశాడు.75 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన పాకిస్తాన్ ఛాంపియన్స్ ఓపెనర్లు ఎలాంటి తప్పు చేయలేదు. జట్టు 7.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని సాధించి ఘన విజయం సాధించింది. షర్జీల్ ఖాన్ 23 బంతుల్లో 32 పరుగులు, షోయబ్ మక్సూద్ 26 బంతుల్లో 28 పరుగులు చేసి జట్టుకు ఏకపక్ష విజయాన్ని అందించారు. అద్భుత ప్రదర్శన చేసిన సయీద్ అజ్మల్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఈ మ్యాచ్ పాకిస్తాన్ అద్భుతమైన విజయానికి గుర్తుండిపోవడమే కాకుండా, జాన్ హేస్టింగ్స్ వేసిన 18 బంతుల ఓవర్ క్రికెట్ చరిత్రలోని అత్యంత వింత క్షణాలలో ఒకటిగా నిలిచిపోయింది.

# ఆర్‌సీబీ నుంచి విరాట్ కోహ్లిని తప్పించేందుకు భారీ స్కెచ్

## మాజీ ఇంగ్లాండ్ స్టార్ మొయిన్ అలీ సంచలన వ్యాఖ్యలు



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీకి ఐపీఎల్ ట్రోఫీని గెలిపించడంలో విరాట్ కోహ్లీ సుదీర్ఘ కాలం పాటు కెప్టెన్‌గా ఉన్నప్పటికీ, అనేక సవాళ్లను ఎదుర్కొన్నాడు. అయితే, 2019లో కోహ్లీ కెప్టెన్సీని తొలగించి, మరో ఆటగాడికి పగ్గాలు అప్పగించే ఆలోచన యాజమాన్యం చేసిందన్న సంచలన విషయాన్ని మాజీ ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ మొయిన్ అలీ ఇటీవల వెల్లడించారు. ఈ వార్త క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారింది. ఐపీఎల్ చరిత్రలో బెంగళూరు కి 2019 సీజన్ ఒక పీడకలగా మిగిలిపోయింది. విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో, జట్టు 14 మ్యాచ్‌లలో కేవలం 5 విజయాలు మాత్రమే సాధించి, పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. ఈ ఘోర ప్రదర్శన అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేయడమే కాకుండా, ఫ్రాంచైజీ లోపల పెద్ద మార్పులకు, ముఖ్యంగా నాయకత్వ మార్పుకు దారితీసేలా అంతర్గత చర్చలను రేకెత్తించింది.అప్పట్లో జట్టులో భాగమైన మొయిన్ అలీ వెల్లడించిన ప్రకారం, కోహ్లీ స్థానంలో పార్థివ్ పటేల్‌ను కెప్టెన్‌గా నియమించే విషయాన్ని ఫ్రాంచైజీ సీరియస్‌గా పరిశీలించింది. “అవును, అతడు (పార్థివ్) దాదాపు కెప్టెన్ అయ్యేవాడని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను” అని మొయిన్ అలీ ఓ మీడియాతో మాట్లాడుతూ పేర్కొన్నారు. “గ్యారీ కిర్‌స్టన్ అక్కడ కోచ్‌గా ఉన్న చివరి సంవత్సరంలో, పార్థివ్ కెప్టెన్ కావడానికి సిద్ధంగా ఉన్నాడు. అతడికి అద్భుతమైన క్రికెట్ మెదడు ఉంది. అప్పట్లో అదే చర్చ జరిగింది” అని అలీ వెల్లడించారు. అయితే, ఏ కారణాల వల్ల ఈ మార్పు జరగలేదో మాత్రం స్పష్టంగా చెప్పలేదు. విరాట్ కోహ్లీ 2013లో డేనియల్ వెటోరి నుంచి పూర్తిస్థాయి కెప్టెన్సీ పగ్గాలు అందుకున్నాడు. 2021 వరకు అతను నడిపించాడు. ఆ తర్వాత తన పనిభారాన్ని తగ్గించుకోవడానికి కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. అతని కెప్టెన్సీలో 2016లో ఫైనల్‌కు చేరినప్పటికీ, ఐపీఎల్ ట్రోఫీని గెలవలేకపోయింది. 2017లో ఎనిమిదో స్థానంలో, 2019లో మళ్ళీ అట్టడుగు స్థానంలో నిలవడంతో, కోహ్లీ నాయకత్వంపై విమర్శలు వెల్లువెత్తాయి. అతని వ్యూహాలు, తరచుగా ప్లేయింగ్ 11లో మార్పులు జట్టు అస్థిర ప్రదర్శనలకు కారణాలుగా పేర్కొనబడ్డాయి. 2021లో కోహ్లీ కెప్టెన్సీ నుంచి వైదొలగిన తర్వాత, ఫాఫ్ డు ప్లెసిస్‌కు పగ్గాలు అప్పగించింది. ఆ తర్వాత రజత్ పాటిదార్ కెప్టెన్సీలో 2025లో తొలి ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకుంది. ఈ విజయంలో కోహ్లీ బ్యాట్స్‌మెన్‌గా కీలక పాత్ర పోషించాడు, యువ ఆటగాళ్లకు మార్గదర్శకుడిగా వ్యవహరించాడు. ఐపీఎల్ చరిత్రలో ఒకే ఫ్రాంచైజీకి 18 సీజన్ల పాటు ఆడిన ఏకైక ఆటగాడిగా కోహ్లీ నిలిచాడు.మొయిన్ అలీ చేసిన ఈ వ్యాఖ్యలు అప్పట్లో కోహ్లీ ఎదుర్కొన్న ఒత్తిడిని, అతని కెప్టెన్సీపై జరిగిన అంతర్గత చర్చలను మరోసారి తెరపైకి తెచ్చాయి. ఎన్ని ఒడిదుడుకులు ఉన్నా, విరాట్ కోహ్లీ ఆర్‌సీబీకి ఒక ఐకాన్‌గా, అభిమానుల గుండెల్లో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు.

# టీమిండియా స్టాఫ్ తో పిచ్ క్యూరేటర్ వాదనకు దిగాడు

## అందుకే గంభీర్ మధ్యలో కలుగ జేసుకున్నాడు


## టీమిండియా బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్ వివరణ



ఐదో టెస్టు వేదికైన ద ఓవల్ మైదానంలో భారత హెడ్ కోచ్ గౌతం గంభీర్, పిచ్ క్యూరేటర్ ఫోర్టిస్ మధ్య కాస్త వాగ్వాదం తాజాగా జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా టీమిండియా బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్ వివరణ ఇచ్చాడు. ప్రాక్టీస్ చేస్తున్న తమ వద్దకు వచ్చిన ఫోర్టిస్ కాస్త దురుసుగా ప్రవర్తించినట్లు పేర్కొన్నాడు. నిజానికి ఐదో టెస్టు వికెట్ ను గంభీర్ అండ్ కో చూస్తుండగా, అక్కడికి వచ్చిన ఫోర్టిస్.. పిచ్ నుంచి రెండున్నర మీటర్ల దూరం ఉండాలని కాస్త ఘాటుగా చెప్పాడు. అలాగే టీమిండియా సపోర్టింగ్ స్టాఫ్ తో కాస్త వాదనకు దిగాడు. దీంతో గంభీర్ మధ్యలో కలుగ జేసుకున్నాడు. ఫోర్టిస్, గంభీర్ మధ్య జరిగిన వాగ్వాదం సోషల్ మీడియాను షేక్ చేసింది. అసలేం జరిగిందో తెలియక క్రికెట్ అభిమానులు చర్చకు దిగారు. సదరు వీడియోపై తమకు తోచిన కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లు చేస్తున్నారు. ఇక క్యూరేటర్ ఫోర్టిస్ తో గంభీర్ కాస్త దీటుగా జవాబిచ్చాడు. తమకేం చేయాలో చెప్ప జాలవని గంభీర్ పేర్కొన్నాడు. నిజానికి పిచ్ ను పరిశీలించడానికి వచ్చిన టీమిండియా సభ్యులు స్పైక్ షూలు ధరించలేదు. మాములు షూలు మాత్రమే వేసుకుని వచ్చారు. దీంతో పిచ్ కు వచ్చిన ఇబ్బందేమీ లేదు. అయినప్పటికీ, ఫోర్టిస్ ఇందులో కలుగజేసుకుని భారత సభ్యలతో వాగ్వాదానికి దిగాడు. దీంతో గంభీర్ కలుగ జేసుకుని, వేలు చూపుతూ కాస్త వార్నింగ్ ఇచ్చాడు. దీంతో ఈ వివాదం మొదలైంది. మరోవైపు ఫోర్టిస్ వ్యవహార శైలిపై తాము కంప్లైంట్ చేయబోమని టీమ్ మేనెజ్మెంట్ ప్రకటించింది. ఈ వేదికపై ఇంగ్లాండ్, ఇండియా ల మధ్య మ్యాచ్ గురువారం నుంచి ప్రారంభమవుతుంది. ఇప్పటివకే సిరీస్ లో 2-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్ లో భారత్ గెలిస్తే, సిరీస్ సమం అవుతుంది. లేకపోతే, 3-1తో ఇంగ్లాండ్ సొంతం అవుతుంది. దీంతో ఈ మ్యాచ్ లో గెలుపు టార్గెట్ గా టీమిండియా బరిలోకి దిగుతోంది. మంగళవారం ప్రాక్టీస్ కు అందరి కంటే ముందుగా సాయి సుదర్శన వచ్చాడు. తొలి టెస్టు తర్వాత నాలుగో టెస్టులో చోటు దక్కించుకున్న సాయి.. చాలా సేపు సాధన చేశాడు. నాలుగో టెస్టులో ఒక అర్ధ సెంచరీతోపాటు డకౌట్ అయ్యాడు. దీంతో ఈ మ్యాచ్ లో రాణించాలని భావిస్తున్నాడు. అలాగే పేసర్ అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్ కూడా చాలాసేపు ప్రాక్టీస్ చేశారు. ఏదేమైనా ఫోర్టిస్ తో గంభీర్ సంవాదం ఒక్కసారిగా టాక్ ఆఫ్ ద టౌన్ గా మారింది.

# మరోమారు రష్మిక-విజయ్ కాంబో

టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా మరోసారి కలిసి నటించబోతున్నట్లు- తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో వచ్చిన గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ వచ్చి మంచి విజయాలు అందుకున్నాయి. దీంతో ఈ హిట్ జోడి మళ్లీ తెరపై రోమాన్స్ చేయబోతున్నట్లు- వార్తలు వస్తున్నాయి. టాక్సీవాలా, శ్యామ్ సింగరాయ్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాహుల్ సాంకృత్యాయన్ విజయ్ దేవరకొండతో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. టాక్సీవాలా తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో మంచి అంచనాలు ఉన్నాయి. వీడీ 14గా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ నిర్మిస్తుండగా.. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాయలసీమ నేపథ్యంలో ఈ చిత్రం రాబోతుంది. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలో కథానాయికకు సంబంధించి ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ మూవీలో కథానాయికగా మేకర్స్ రష్మిక మందన్నాని అనుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే ఫ్యాన్స్‌కి పండగనే చెప్పుకోవాలి. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.





## విజయ్ దేవరకొండ..కింగ్‌డమ్ నేడు విడుదల

విజయ్ దేవరకొండకు చాలా రోజుల తర్వాత మంచి ఛాన్స్ దొరికింది. పైగా ఈ సారి తన వెనక మంచి బ్యాక్ గ్రౌండ్ సపోర్ట్ దొరికింది. విజయ్ కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో తీసిన మూవీ కింగ్ డమ్. జులై 31న రిలీజ్ కాబోతోంది. ఎలాంటి పోటీ- ఉండొద్దని రెండు సార్లు వాయిదా వేస్తూ వచ్చారు. వారం కిందట భారీ అంచనాలతో హరిహర వీరమల్లు.. ఇప్పుడు చల్లబడ్డాడు. వీరమల్లుపై మిక్స్ డ్ టాక్ ఉండటంతో ఆ మూవీకి ఆదరణ తగ్గుతోంది. పైగా పదిహేను రోజుల దాకా పెద్ద సినిమాలు లేవు. కింగ్ డమ్ మీద ట్రైలర్ తో భారీగా అంచనాలు పెరిగాయి. టికెట్ రేట్లు- కూడా కొంత వరకు ఏపీలో పెంచారు. కాబట్టి రేట్ల విషయంలో పెద్దగా నెగెటివిటీ- లేదు. సితార సంస్థకు బలమైన బ్యాక్ గ్రౌండ్ ఉంది. అనిరుధ్ వల్ల తమిళ్ లో మార్కెట్ ఏర్పడింది. పైగా గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్ వల్ల మూవీపై పాజిటివ్ వైబ్స్ పెరిగాయి. ఇలా అన్ని రకాలుగా కింగ్ డమ్ కు మంచి వాతావరణం ఏర్పడింది. ఏ మాత్రం హిట్ టాక్ వచ్చినా వసూళ్లు భారీగా పెరుగుతాయి. అందులో నో డౌట్. పైగా గురువారం రిలీజ్ అవుతోంది కాబట్టి లాంగ్ వీకెండ్ దొరికింది. ప్రస్తుతం థియేటర్లలో వీరమల్లు, మహావతార్ ఆడుతున్నాయి. వీరమల్లు జోరు తగ్గింది. మహావతార్ ఉన్నా మాస్ ఆడియెన్స్ కింగ్ డమ్ వైపే చూస్తున్నారు. కాబట్టి కొంచెం హిట్ టాక్ తెచ్చుకున్నా విజయ్ కెరీర్ కు ఇది బూస్ట్ అవుతుంది.

## లాంగ్ గ్యాప్ తరవాత తెలుగు చిత్రలకు సమంత రెడీ

సమంత లాంగ్ గ్యాప్ తర్వాత మరో తెలుగు సినిమా చేసేందుకు రెడీ అయింది. గత కొంత కాలంగా బాలీవుడ్ మోజులో టాలీవుడ్ ను పూర్తిగా పక్కన పెట్టేసింది. ఇటీవల నిర్మాతగా మరో అవతారం ఎత్తి తొలి ప్రయత్నంగా అందరు కొత్త నటీనటులతో ' శుభం' అనే చిన్న సినిమాను నిర్మించింది. థియేటర్స్ లో అంతగా మెప్పించని ఈ సినిమా ఓటీటీలో కాస్త సందడి చేసింది. సినిమా నిర్మాణంలో తొలి పెట్టుబడి పెట్టిన సమంతకు ఓటీటీ రూపంలో బాగానే గిట్టు-బాటు- అయింది. మంచి లాభాలు చూసింది. కానీ శుభం కు ముందు సమంత నిర్మాణంలో ఓ సినిమా స్టార్ట్ చేసింది. ఆ సినిమాలో తానె స్వయంగా నటిస్తూ నిర్మిస్తోంది. ఈ చిత్రానికి బేబీ, అలా మొదలైంది చిత్రాల దర్శకురాలు నందిని రెడ్డి దర్శకత్వం వహించనుంది. గతంలో వీరిద్దరి కాంబోలో 2019లో వచ్చిన ఓ బేబీ సూపర్ హిట్ గా నిలిచింది. గతేడాది సమంత బర్త్ డే సందర్భంగా ' మా ఇంటి బంగారం' అనే సినిమా అనౌన్స్ చేసారు. కానీ వివిధ కారణాల వలన ఈ సినిమాను చాలా కాలంగా పక్కన పెట్టేసింది సమంత. అప్పట్లో రిలీజ్ చేసిన గ్లిమ్స్ లో నందిని రెడ్డి - సమంత ఈ సారి వైలెంట్ జానర్ లో వస్తున్నారు అని హింట్ కూడా ఇచ్చారు. అయితే చాలా కాలంగా ఆగిన ఈ సినిమా తిరిగి షూటింగ్ స్టార్ట్ చేసుకోనుంది. ఈ ఏడాది సెప్టెంబరు లో షూట్ స్టార్ట్ చేయబోతున్నారు. షూటింగ్ త్వరగా ఫినిష్ చేసి వచ్చే ఏడాది సమ్మర్ లో రిలీజ్ చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు.



## హిందీ చిత్రాల గురించి పెద్దగా తెలియదు మురుగదాస్

వైవిధ్యమైన కథలను ప్రేక్షకుల ముందుకుతీసుకురావడంలో ముందుంటారు దర్శకుడు మురుగదాస్. ప్రస్తుతం శివకార్తికేయన్ ప్రధాన పాత్రలో 'మదరాసి'ని రూపొందిస్తున్నారు. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. హిందీ సినిమాల విషయంలో తనకు ఏమీ తెలియదని అన్నారు. ఈ విషయంలో తాను దివ్యాంగుడనని ఒప్పుకున్నారు. మురుగదాస్ దర్శకత్వంలో సల్మాన్‌ఖాన్ హీరోగా ఇటీవల వచ్చిన 'సికందర్' ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయిన విషయం తెలిసిందే. దీనిపై ఆయన స్పందించారు. భాష విషయంలో తాను కొంత గందరగోళానికి గురైనట్లు- తెలిపారు. నా మాతృభాష (తమిళ్)లో ప్రాజెక్ట్‌లు చేయడం నాకు సులువు. బలంగా కూడా అనిపిస్తుంది. ఇక్కడి వారికి ఏ కథ నచ్చుతుందో నాకు తెలుసు. సోషల్ మీడియాలో డైలాగులు, వైరలయ్యే క్యాప్షన్‌లపై నాకు అవగాహన ఉంటుంది. యువతకు ఏం నచ్చుతుందో తెలుస్తుంది. ఇతర భాషల విషయంలో ఇది పూర్తి భిన్నంగా ఉంటుంది. నా స్క్రిప్ట్, స్క్రీన్‌ప్లేలపై మాత్రమే ఆధారపడాలి. తెలుగులో కొంతవరకూ ఫర్వాలేదు. కానీ, హిందీ విషయంలో నాకు ఏమీ అర్థం కాదు. నేను స్క్రిప్ట్ ఇస్తాను. దాన్ని వాళ్లు ఇంగ్లిష్‌లోకి తర్వాత హిందీలోకి అనువదిస్తారు. నేను రాసుకున్న సన్నివేశంపై నాకు ఒక ఆలోచన ఉంటుంది. కానీ, తెరకెక్కించే సమయానికి డైలాగుల విషయంలో గందరగోళం ఏర్పడుతుంది. అందుకే హిందీ చిత్రాలకు వర్క్ చేసే సమయంలో నేను దివ్యాంగుడిని అవుతానని మురుగదాస్ వివరించారు. శివ కార్తికేయన్ - మురుగదాస్ కాంబోలో పాన్ ఇండియా స్థాయిలో 'మదరాసి' తెరకెక్కుతోంది. రుక్మిణీ వసంత్ కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటు-న్న ఈ మూవీని సెప్టెంబరు 5న విడుదల చేయనున్నారు. ఈ సినిమాకు అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరించారు.






## ఉస్తాద్, ఓజిలను పూర్తి చేసే పనిలో పవన్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ ప్రస్తుతం బ్యాక్ టు- బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. పొలిటికల్ కమిట్‌మెంట్స్ కారణంగా ఆలస్యమవుతూ వచ్చిన సినిమాలు ఒక్కోటిగా పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఇప్పటికే విడుదలైన హరిహరవీరమల్లు పార్ట్ 1 బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతం ఉస్తాద్‌భగత్ సింగ్, ఓజీ సినిమాలను కూడా పూర్తి చేయడంపైనే తన ఫోకస్ అంతా పెట్టాడు.

అయితే కెరీర్‌లో తొలిసారి పవన్ కల్యాణ్ ప్రమోషన్స్‌లో పాల్గొన్నాడని తెలిసిందే. నిర్మాత ఏఎం రత్నం విజ్ఞప్తి మేరకు పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు కోసం ప్రమోషనల్ ఈవెంట్స్‌కు ఎక్కువ సమయం కేటాయించాడు. కాగా సుజిత్ డైరెక్షన్‌లో నటస్తున్న ఓజీ కోసం కూడా ఇదే రూట్‌ను ఎంచుకోబోతున్నాడట. ఓజీపై బజ్‌ను మరింత పెంచేలా ఇంటర్వ్యూల్లో పాల్గొనాలని ప్లాన్ చేస్తున్నట్టు- ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది. మరి ఇదే నిజమైతే సినిమా గురించి ఎలాంటి విషయాలు ప్రేక్షకులు, అభిమానులతో షేర్ చేసుకుంటాడనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య నిర్మిస్తున్నారు. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓజీ ఈ ఏడాది సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685